18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 31 అక్టోబర్ 2024 | పేజీలు 16

రంగ.. రంగా శ్రీ రంగ రంగరాయల

# చెరువు కట్ట భద్రమేనా..?



జేసిబితో చెరువుకట్టపై కంపచెట్ల తొలగింపు..చెరువు కట్టకు పొంచివున్న పెను ప్రమాదం

తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు

4






కప్పం కడితేనే

# కొనసాగిస్తాం

**పంచాయతీ కాంప్లెక్స్ రూములకు కొత్త నిబంధన**
**ఒక నాయకుడి చుట్టూ లీజుదారుల ప్రదక్షిణలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కప్పం కడితేనే పంచాయతీ దుకాణ సముదాయాలలో కొన సాగిస్తాం. కప్పం కట్టకుండా వేలంకు వస్తే మిమ్మల్ని వేలంలో కూడా పాల్గొన నియ్యం. ఇది పామిడి పంచాయతీ కాంప్లెక్స్ రూములకు కొత్త నిబంధన. పామిడి మేజర్ పంచాయతీలో దాదాపు 20 వ్యాపార గదులున్నాయి. ఆ రూములను 2021 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 31 మార్చి 2024వ తేదీ వరకూ లీజుకు ఇవ్వడం జరిగింది. దీంతో గదులకు లీజు సమయం పూర్తవడంతో బాడుగలు, కరెంటు బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించి స్వాధీన పరచాలని పంచాయతీ కార్యదర్శి పేరుతో అక్టోబరు 25న వేలం వేస్తామని సూచిస్తూ అక్టోబరు 16న నోటీసులు జారీ చేశారు.

మిగతా 4లో









పంపనూరులో

## అంగన్ వాడి కేంద్రం ప్రారంభం

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో నూతన అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు రాప్తాడు ఎమ్మెల్యే తనయుడు మరియు యువ నాయకులు పరిటాల శ్రీరామ్, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్, ఐసిడిఎస్ పిడి డా.బిఎన్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తనయులు,

మిగతా 2లో






## రాష్ట్ర స్థాయి ఖోఖో టీంకు
# అపిలేపల్లి విద్యార్థి ఎంపిక



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖోఖోటీంకు ఆపిలేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి చాకలి శివ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుజయ, వ్యాయామ ఉపాధ్యాయరాలు రేణుక తెలియజే శారు. మండల పరిధిలోని ఆపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చాకలి శివ మండలం, నియోజకవర్గ, జిల్లా స్థాయి కోకోలో మంచి ప్రతిభను కనబరిచి బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కోకో టీం సభ్యుడిగా ఎంపిక కావడం జరిగింది. శివ రాష్ట్రస్థాయి కోకో టీంలో చోటు సంపాదించడంతో వారి తల్లి దండ్రులు చాకలి హనుమంతరాయుడు, రాధమ్మ, గ్రామ సర్పంచ్ హాసీనా బి, అతావుల, గ్రామ ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# నా భర్త ఆచూకీ తెలపండి

### - ఎండియూ ఆపరేటర్ భార్య ఫిర్యాదు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెస్తరపల్లి ఎండియు ఆపరేటర్ రామకృష్ణారెడ్డి ఆచూకీ తెలిపాలని ఆమె భర్త రాధిక కుందుర్పి పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా తన భర్త ఎండియూ ఆపరేటర్ గా పనిచేస్తూ ఉండేవాడని, తనకు రావాల్సిన నాలుగు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వకపోవడంతో 29వ తేదీ మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామిలను తనకు పెండింగ్ జీతాలను పెట్టాలని విన్నవించడంతో వారు తన భర్తతో ప్రవర్తించిన మాట తీరుతో మనస్థాపానికి గురై తాసిల్దార్ కార్యాలయం ముందు తట్ట పట్టుకుని బిచ్చటన చేసి తన ఆవేదనా తెలియజేసిన స్పందించని అధికారులు వారు మాట్లాడిన మాట తీరుతో మనస్థాపం చెంది ఆయన బెస్తరపల్లిలో తన ఇంటి వద్దకు వచ్చి తన బంధువుతో బస్టాండ్ వరకు దిచక్రం వాహనంలో డ్రాప్ చేయుచుకొనదని ఇంతవరకు ఇంటికి తనభర్త తిరిగి రాకపోవటంతో తనబంధువుల ఇండ్లకి ఫోన్ చేసి అడిగివారి ఇండ్లకి రాలేదని తెలుసుకోవటంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్ఐ నగేష్ కేసు నమోదు చేసి ఆచూకీ తెలుసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

# కలగళ్ల ఇప్పేరు గ్రామాలలో పొలం పిలుస్తోంది

### - మండల వ్యవసాయ అధికారి విజయకుమార్



కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కలగళ్ల ఇప్పేరు రైతు సేవ కేంద్రాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యం లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియజేశారు. అలాగే వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు మట్టి పరీక్షల ప్రాతిపా దికన సమగ్ర ఎరువుల యాజమాన్యం, ప్రత్యామ్నాయ పంటలు సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరప్ప నరసింహమూర్తి, కిరణ్, హరినాథ్ రెడ్డి, శివశంకర్, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ పట్టు పరిశ్రమ శాఖ వి హెచ్ ఏ గిరీష్, ఎంపీఈఓ శ్రీలత, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చేస్తే కఠిన చర్యలు

కూడేరు, మేజర్ న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కూడేరు పోలీస్ లు హెచ్చరించారు. బుధవారం కూడేరులో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీస్ లు మాట్లా డుతూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ఎంతో ఉపయోగం అని తెలిపారు.



# గ్రామాల్లో వలసలు నివారించడమే లక్ష్యంగా ఉపాధి పనులు కల్పించాలి

### - డ్వామా పీడీ సలీం బాష



ఉరవకొండ, మేజర్ న్యూస్ : క్లస్టర్ పరిధిలోని అన్ని మండలాల్లో రైతులు, రైతు కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారించడమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యమని డ్వామా పీడీ సలీం భాష తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఉరవకొండ క్లస్టర్ పరిధిలోని ఉపాధి హామీ అధికారులు సిబ్బందికి ఏపీడి శైలజ అధ్యక్షతన సామీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ సలీం భాష, ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ పాల్గొనగా, క్లస్టర్ పరిధిలోని ఎంపీడీవోలు, ఏపీవోలు, ఉపాధి సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి సలీం భాష, ఏపీడి శైలజ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పనులు కల్పించడమే గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశమని తెలిపారు. ప్రతి గ్రామంలో పనులను గుర్తించి వాటి నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టటం తమ వంతు బాధ్యతగా భావించాలని అవగాహన కల్పించారు. నీటి కుంటలు, పశువుల పాకలు, మొక్కల పెంపకం, తదితర పనులకు ఉపాధి హామీ పథకంలో అవకాశం ఉన్నట్లు గుర్తు చేశారు. అవసరమైన చోట పనులను గుర్తించి వాటిని పారదర్శకంగా బాధ్యతగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేసి, ప్రతికూలికి 100రోజుల పని కల్పించాలని తెలిపారు. ఉపాధి పనులు కల్పించడంలో ఉరవకొండ క్లస్టర్ వెనుకబడి ఉందని, ఉపాధి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి సాధించాలని పిడి సలీం భాష, ఏపీడి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ప్లాంటేషన్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దులాపురంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్



కూడేరు, మేజర్ న్యూస్ : పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని ముద్దుల పురం గ్రామం ఎస్సీ కాలనీ నందు సమావేశ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ లో భాగంగా ఎస్సీ కాలనీ ప్రజలు గ్రామంలో డ్రైనేజీ రోడ్ల వ్యవస్థ త్రాగునీటి ఎద్దడి గ్రామంలో కుల వివక్షత ఎలాంటివి లేకుండా కలిసిమెలిసి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్, ఎస్సీ బాలుర వసతి గృహం హాస్టల్ వార్డెన్ గురు ప్రసాద్, వీఆర్వోలు లక్ష్మన్న, ఇమ్రాన్, ఎస్సీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్ ఆర్గనైజేషన్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యూత్ ఎన్విరాన్మెంటల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిన్మయ నగర్ వినయ్ కుమార్ హైస్కూల్లో మొక్కలు. ఈ సందర్భంగా ఎస్ వాలంటీర్ శివ చరణ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ప్రకృతి సంరక్షణ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మొక్కలు నాటితేనే సరిపోదని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవకులైన సాకే అశోక్, మునీశ్వర్ వినయ్ కుమార్ హై స్కూల్ పూర్వ విద్యార్థి అభి, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

### సిఐ శివరాముడు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ప్రభుత్వ అనుమతి పొందిన బాణాసంచా దుకాణాలను శివ రాముడు బుధవారం తమ సిబ్బందితో పోలీసులు కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని టపాసుల దుకాణా దారి యజమానులకు పలు సూచనలు తెలియజేశారు. బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినటువంటి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాణాసంచా దుకాణాలకు రెవెన్యూ వారి ద్వారా ఇచ్చినటువంటి లైసెన్స్ లను అగ్నిమాపక నిరోధక సామాగ్రిని ఇసుక నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకున్నారా లేదా అన్న వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. జనసంచారం ఉన్న రోడ్లపై బాణాసంచాను అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. బాణాసంచా దుకాణాలు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం వారు సూచించిన నిబంధనలు తప్పక పాటించాలని గ్రామాలలో ఎవరైనా టపాసులు విక్రయిస్తున్నట్లయితే పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఉమ్మడి అనంత జిల్లాలో 11 మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించడంపై జి.పో.అ.సం హర్షం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏఎస్సైల నుండీ 11 మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , సూర్యకుమార్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్ , లక్ష్మినారాయణ, ఆనంద్, తేజ్ పాల్ , సరోజ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. వీరందరికీ పదోన్నతి కల్పించిన కర్నూలు మరియు అనంతపురం రేంజ్ డి.ఐ.జిలు కోయ ప్రవీణ్ కి , డాక్టర్ షిమోసి కి... ప్రత్యేక చొరవ చూపిన ఉమ్మడి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్ కి, వి.రత్న కి మరియు ఉమ్మడి జిల్లాల అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఆర్ల శ్రీనివాసులకు... సహకరించిన కర్నూలు, అనంతపురం రేంజ్ కార్యాలయాల మేనేజర్లు ,ఉమ్మడి అనంతపురం జిల్లాల డిపిఓ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీసు ఉన్నతాధి కారులు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ పదోన్నతులు కల్పించడం వల్ల వీరితో పాటు మరో 11 మంది హెడ్ కానిస్టేబుళ్లకి ఏఎస్సైలు గాను... ఇంకో 11 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి అవకాశం కల్పించినట్లయిందని పో.అ.సం ప్రతినిధులు వెల్లడించారు.

**నూతన ఏ.ఆర్ అదనపు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జి.పో.అ.సం**

అనంతపురం ఏ.ఆర్ అదనపు ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇలియాజ్ బాషాను జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌ఎస్‌ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, నాగరాజు, మసూద్‌లు ఈరోజు ఆయనఛేంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

# పంపనూరులో అంగన్ వాడి కేంద్రం ప్రారంభం

⏩ మొదటి పేజీ తరువాయి

ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్, తదితరులు అంగన్ వాడి కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు.ఆర్డిటి సంస్థ 21 లక్షల రూపాయల నిధులతో పంపనూరు గ్రామంలో అంగన్ వాడి కేంద్రాన్ని నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భవతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, డిఎల్డిఓ లలితా బాయి, సర్పంచ్ ఎర్రిస్వామి, సిడిపిఓ ధనలక్ష్మి, సూపర్వైజర్లు లావణ్య, శ్రీవాణి, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# నవంబర్ 1న దీపం ఉచిత సిలిండర్ల పంపిణీ..

### తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో నవంబర్ 1 శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు దీపం పథకం ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందించనున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఎస్డీటీ చంద్రకళ,సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలపై
# అవగాహన పెంచుకోండి : ఫణికుమార్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 30 ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన అన్ని చట్టాల పైన సభ్యులంతా అవగాహన పరుచుకొని సమాజంలో అత్యంత స్థాయికి ఎదగాలని తహశీల్దార్ ఫని కుమార్ సూచించారు. కనేకల్ మండల కేంద్రంలోని సంజయ్ నగర్ నందు ఆర్డిటి భవనంలో తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ ఏసిఎస్టి విజిలెన్స్ కమిటీ జిల్లా మెంబర్ శివకుమార్, రీసర్వే డిటి విజయ్ కుమార్, ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్వోలు పవన్ కుమార్, రుద్రప్ప, అంజలి మరియు సంజయ్ నగర్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కులాలకు చట్ట పరంగా వారికి ఉన్న హక్కుల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కాలనీలో వీరికి స్మశానం పోవుటకు దూరముగా ఉన్నది మరియు వర్షాలు వస్తే రస్తా నందు




తిరుగుటకు ఇబ్బందిగా ఉన్నదని ఆ కాలనీవాసులు తహశీల్దార్ దృష్టికి తీసుకురాగా సదరు సమస్యను పరిష్కరించుటకు శాఖా పరంగా తగు చర్య తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. సమాజంలో మనకి ఒక స్థానం ఉండాలంటే ప్రతి ఒక సభ్యులు మద్యంకి బానిస కాకుండా పేకాట మట్కా తదితర చట్ట వ్యతిరేక పనులకు సంఘంలో గౌరవంగా బ్రతకడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
# గ్రామాల్లో ప్రత్యేక కార్యాచరణ
### - ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు క్రిమిసంహారిక మందులను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమల నియంత్రణకు అవసరమైన మందులను ప్రతి పంచాయతీలో విధిగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో మురికి కుంటలు, మురుగు కాలువలు, నీటి నిల్వలకున్న ప్రాంతాల్లో మలేరియా సిబ్బంది చేత అబ్బేట్ ద్రావణాన్ని పిచికారి చేయించాలని తెలిపారు. పైరీత్యం క్రిమిసంహారిక మందును ఇంటిలో దోమల నిర్మూలన కు వాడాలని సూచించారు. ఒక లీటరు కిరోసిన్ ఆయిల్ కు 20 మిల్లీలీటర్ల పై మందును కలిపి హ్యాండ్ పంపుతో పిచికారి చేస్తే మేలన్నారు. అబ్బేట్ ద్రావణాన్ని 10 లీటర్ల నీటికి ఐదు మిల్లీలీటర్ల ముందు కలిపి మురికివాడల్లో పిచికారి చేయాలని తెలిపారు. జిల్లా మలేరియా కార్యాలయం నుంచి 50 లీటర్ల కిరోసిన్ మండలానికి సరఫరా చేసినట్లు సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో
# వేరుశనగ పంట కోత ప్రయోగాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెన్నహోబిలం గ్రామ పొలంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ మండల గణాంకాల అధికారిని హైమావతి తో కలిసి రైతుల సమక్షంలో పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. బుధవారం ఏవో శుభకర్, గణాంకాల అధికారిని హైమావతి వ్యవసాయ సిబ్బందితో కలిసి వేరుశనగ పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన తలారి లాలెప్ప తన సొంత పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటను తొలగించి పంట దిగుబడి లెక్కించారు. 5 లి 5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న వేరుశనగ పంటను తొలగించి లెక్కించగా 1 కిలో 900 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. పంట కోత దిగుబడి లెక్కింపులో భాగంగా ఎకరాకు 1.900 కేజీల దిగుబడి వచ్చినట్లు అధికారులు నిర్ధారించారు. పంటలు దిగుబడి ఆశాజనకంగా లేదని అధికారులు వెల్లడించారు. పంట సాగు పెట్టుబడులు కూడా దక్కవని బాధిత రైతు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావంతో వేరుశనగ పంట దెబ్బతినిందని, కనీస దిగుబడి కోల్పోయి, పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని, పంట నష్ట పరిహారం అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని బాధిత రైతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఉన్నత చదువులు చదివిన ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది ఉరివేసుకుని యువతి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** డిగ్రీ పూర్తి చేసి అలాగే సాఫ్ట్ వేర్ కంప్యూటర్ కోర్స్ కూడా పూర్తిచేసి చాలాసార్లు ఇంటర్వ్యూకి వెళ్లిన ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది క్షణిక ఆవేశంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో నవ్య (22) ఉరువేసుకొని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది తండ్రి రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యా దు మేరకు ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరకు అనంతపురంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో డిగ్రీ పూర్తి చేసి అనంతరం సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేయాలని ఉద్దేశంతో హైదరాబాదులో ఆరు నెలల పాటు (పైతాన్ ఫుల్ స్టాకు) అనే స్టాఫ్ వేర్ కోర్సును పూర్తి చేసి చాలాసార్లు ఇంటర్వ్యూలకు హాజరైన ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలో ఉరి వేసుకుని నవ్యా మృతి చెందింది. ఎస్సై శివ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

## నూతన డిఈఓ ప్రసాద్ బాబుకు
# ఎపిటిఎఫ్ శుభాకాంక్షలు..
### పలు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి...



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు కి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు, పలువురు జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సయ్యద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా 2002 డీఎస్సీ తర్వాత ఎస్ జి టి మరియు పాఠశాల సహాయకుల రెగ్యులరైజేషన్ అలాగే రెండు దశాబ్దాలుగా పెండింగ్లో ఉందని దీనిని సత్వరమే పరిష్కరించాలన్నారు. మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు అలాగే ఉండిపోయాయని, ఒకే డీఎస్సీలో జాయిన్ అయినా అందరూ ఉపాధ్యాయులకు కామన్ తేదీని అప్డేట్ చేయాలని పదవి విరమణ చెందిన ప్రధానోపాధ్యాయుల పాఠశాల సహాయకుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో చాలా కాలయాపన సిబ్బంది చేస్తున్నారని వ్యక్తిగత పనిష్మెంట్ల విషయంలో క్లియర్ అయిన సమస్యలను పరిష్కరించడంలో కూడా కాలయాపన చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకు ఒకసారి కోఆర్డినేషన్ మీటింగ్ తో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తే బాగుంటుందని కోరారు. డీఈవో ప్రసాద్ బాబు స్పందిస్తూ.. తప్పకుండా సంఘం కోరిన అన్ని సమస్యలను త్వరలో పరిష్కరించేకి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, కార్యదర్శి ఓబులేసు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కే వన్నప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా నాయకులు రామకృష్ణ రంగనాయకులు అడవి రాజు, హనుమంతు, ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, తిప్పేస్వామి, సతీష్, కలిముల్లా, రామ్మూర్తి, ఫక్రుద్దీన్ హరిహర నాథ్ అర్షద్ హుస్సేన్ ఫక్రుద్దీన్ ఇమ్దాద్ ఉల్లా సుహేల్ నసురుల్లా మన్సూర్ అలీ ఆరిఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని నిన్నటి రోజున అనంత ప్రభ విలేఖరి ఆదినారాయణ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కూలీలు అభివృద్ధి కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీసి అవినీతి అక్రమాలను ఎండగడుతూ విలేకరులు అభివృద్ధికి ఎంతో కీలక పాత్ర పోషిస్తారు అన్నారు అలాంటి విలేకరులపై ఎలాంటి వారైనా దాడులు చేయడం కులం పేరుతో దూషించడం చాలా దుర్మార్గమన్నారు. కులం పేరుతో దూషించిన వారిని వెంటనే డీఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి దాడులకు ఎవరూ పాల్పడకుండా ఉండేలాగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో
# కంది పంటను కాపాడుకోండి
### కోనాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కంది పంట ఆశాజనకంగా ఉందని, సస్యరక్షణ చర్యలు చేపట్టి రైతులు తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో ఏవో శుభకర్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడక్కడ పూత దశలో ఉన్న కంది పంటను మరూక మచ్చల పురుగు ఆశిస్తోందని, పురుగు నివారణకు అవసరమైన మందుల ను పిచికారి చేసుకోవాలని సూచించారు. కంది పంట ఎదుగుదల, అధిక దిగుబడికి పాటించాల్సిన జాగ్రత్తల పట్ల మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ పంట తొలగించిన రైతులు దళారుల మాటలు నమ్మకుండా , తమకు అందుబాటులో ఉన్న గిట్టుబాటు ధరలకు పంట దిగుబడులు అమ్ముకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు మండల పరిధిలోని షేక్షానిపల్లి గ్రామ పొలంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఏడీఏ పద్మజ, గణాంకాల అధికారి హైమావతితో కలిసి మొక్కజొన్న పంట దిగుబడి లెక్కించారు. బుధవారం వ్యవసాయ అధికారులు వ్యవసాయ సిబ్బందితో కలిసి మొక్కజొన్న పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన కల్లూరు జయన్న తన సొంత పొలంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను తొలగించి దిగుబడిని లెక్కించారు. 5×5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న మొక్కజొన్న పంటను తొలగించి లెక్కించగా 14 కిలోల 500 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. పంట కోత దిగుబడి లెక్కింపులో భాగంగా ఎకరాకు 14 కేజీల 500 గ్రాముల దిగుబడి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ
# దీపావళి పండుగ శుభాకాంక్షలు
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలం దరూ సుఖసంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. "చెడు మీద మంచి", "దుష్టశక్తుల మీద దైవ శక్తి" సాధించిన విజయానికి ప్రతీకగా ఈ "దీపావళి పర్వదినం" జరుపుకోవడం సంతోషదాయ కమన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ విజయంవైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సుఖ సంతోషాలు, సౌభాగ్యాలు, సిరి సంపదలు తీసుకురావాలని, అందరి జీవితాల్లో ఆనందాలు వెల్లి విరియాలన్నారు. పండుగ సందర్భంగా టపకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# కప్పం కడితేనే కొనసాగిస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసు లీజు దారుల గుండెల్లో బాంబు పేల్చినంత పనైంది. ఆ గదులను ఎలాగైనా కొనసాగాలని లీజుదారులు తమ గది పక్కనే ఉన్న గదులను ఖాళీ చేయడంతో ఆ గదులను కూడా వారే సబ్ లీజుకు తీసుకొని కొనసాగుతున్నారు. దీనికి తోడు గదుల ముందు ఇతరులకు వీరు పంచాయతీకి చెల్లించే దానికన్న ఎక్కువ మొత్తంకు బాడుగలకు ఇచ్చి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో లీజుదారులు పంచాయతీకి గోరంత చెల్లించి కొండంత లబ్ధిపొందుతున్నారు. ఈ గదుల వేలంతో తమ అక్రమార్జనకు ఎక్కడ చెక్ పడుతుందోనని ఆందోళన చెందారు. ఎలాగైనా ఆ గదులలో వారే కొనసాగేందుకు ఓ నేత చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ఆ నేత ఒక్కొ గదికి ఓ రేటు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇద్దరు లీజు దారులు ఇతరులతో కప్పం కట్టించేలా ఒప్పుకున్నట్లు తెలిసింది. ఆ లీజుదారులు ఎలాగైనా కప్పం కట్టించి తమ షాపులను భద్రం చేసు కోవాలని పావులు కదుపుతున్నారు. ఆ ఇద్దరు లీజుదారులు ఇతర లీజుదారులకు తెలియజేయడంతో అంత మొత్తం చెల్లించుకోలేమని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో కప్పం కట్టకపోతే వేలంలో సైతం పాల్గొనకుండా అడ్డుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. పట్టణ ప్రజలు ఎప్పుడు వేలం వేస్తారని పంచాయతీ కార్యదర్శిపై ఒతిడి తెస్తున్నారు.

### ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి ఎం గోపాలు వివరణ



కోరగా నోటీసులు అందించినది వాస్తవమే నన్నారు. లీజుదారులు పంచా యతీ కార్యాలయంకు వచ్చి కొంత గడువు కోరినందున ఆలస్యమవుతోందన్నారు. లీజుదారులు మధ్యవర్తులను ఎవరిని నమ్మవద్దని తెలియజేశారు. త్వరలోనే గదులకు వేలంపాట వేస్తామని తెలియజేశారు.

---

## గిట్టని వారు చేస్తున్న ఆరోపణలను నమ్మకండి..

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** తనపై గిట్టని వారు చేస్తున్న వదంతులు నమ్మవద్దని తెలియజేస్తూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి హైదరాబాదులో యాక్సిడెంట్ అయ్యిందంటూ గత కొద్ది రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. ఈ వదంతుల్లో ఎంతవరకు వాస్తవం ఉందా ఇది నిజమా కాదా అంటూ టిడిపి కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ వదంతులకు బలం చేకూర్చే విధంగా గత వారం రోజులుగా ఎమ్మెల్యే కూడా ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం బలం చేకూర్చినట్లయ్యింది. దీనిపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనను విడుదల చేశారు. " నేను మీ బండారు శ్రావణి శ్రీ ని గత కొద్ది రోజులుగా నాకు తీవ్ర జ్వరం, ఫ్లూ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైనందున వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అందుకు మా తల్లి,దండ్రులు వయస్సు పైబడిన వారు కాబట్టి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తన సోదరి ఇంటివద్ద రెస్ట్ తీసుకుంటున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు తాను ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నానని, అసత్య ప్రచారాలు, అనవసర వదంతులను నమ్మకండి అని తెలియజేశారు. వీలైనంత త్వరగా తన ఆరోగ్యాన్ని కుదుటపరుచుకొని అందరికీ అందుబాటులోకి వస్తానని, తన క్యాంపు కార్యాలయంలో ఎలాంటి కార్యక్రమాలకు గాని సేవలకు గాని ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. " మీ ప్రేమ,ఆశీస్సులతో నేను త్వరగా కోలుకోని రెండు రోజుల్లో తిరిగి మీ ముందుకు వస్తానని తెలియజేస్తున్నాను " అంటూ ప్రకటన విడుదల చేశారు.

---

### రంగ.. రంగా శ్రీ రంగ రంగరాయల

# చెరువు కట్ట భద్రమేనా...?



**శింగనమల,మేజర్ న్యూస్ :** రంగ రంగ శ్రీరంగ మీరు నిర్మించిన రంగరాయల చెరువుకట్టకు పెను ప్రమాదం పొంచి వుందని శింగనమల మండల వాసులు,ఆయకట్టు రైతులు పలువురు చర్చించుకుంటున్నారు. ఈవిషయం మండల అధికారులకు తెలిసినా తమకేమి పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారని రైతులు పలు విమర్శలు చేస్తున్నారు.వందల సంవత్సరాల క్రితం దాదాపు 16వ శతాబ్దంలో శ్రీ రంగరాయలు ఈ చెరువును నిర్మించారు. పురాతన చెరువు కావడంతో పెద్ద వర్షాలు వచ్చి చెరువు నిండినప్పుడల్లా భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నామని పలువురు మండల ప్రజలు తెలియజేస్తున్నారు. ఇవన్ని తమకేమి పట్టవన్నట్లు కొంతమంది నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు చెరువు కట్టపై జెసిబితో చెరువు కట్టకు వున్న రాళ్ళలో పాతుకుపోయిన కంపచెట్లు తొలగించే పనులు చేపడుతున్నారు.ఇప్పటికే వర్షాలకు చెరువుకు చాలా నీరు వచ్చి చేరింది. ఇప్పుడేమో రాళ్ళకట్టపై జేసిబితో రాళ్ళలో వున్న కంపచెట్లను తొలగిస్తున్నారు.మరి చెరువు కట్టకు ఎదైనా ప్రమాదం జరిగితే పనులు చేయిస్తున్న వారు బాధ్యత వహిస్తారా లేక అధికారులు బాధ్యత వహిస్తారా అనే ప్రశ్నలు పలువురు గుప్పిస్తున్నారు.చెరువు ఆయకట్టు రైతులు మరియు శింగనమల మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అనంతపురం జిల్లా వ్యాప్తంగా వున్న చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలపైన జేసిబిలతో కానీ ఈటాచ్‌లతో కానీ పనులు చేయకూడదని జిల్లా అధికారులు పలు సమావేశాలలో తెలియజేస్తున్న కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. అసలు జేసిబితో చెరువు కట్టపై జరుగుతున్న పనులు అడ్డుకోవాల్సిన ఆ సంబంధితశాఖ అధికారులు దగ్గరుండి పనులు పర్యవేక్షిం చడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చెరువుకు మరియు చెరువు కట్టకు ఎలాంటి ప్రమాదం సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులతో శింగనమల మండల ప్రజలు కోరుతున్నారు.

---

### కెకె. అగ్రహారం గ్రామస్తులు కలిసికట్టుగా,

# స్వేచ్ఛగా జీవించాలి

**- పౌర హక్కుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ జగదీష్.**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కెకె.అగ్రహారం గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలంలోని కెకె.అగ్రహారం గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ జగదీష్, తదితరులు పర్యటించారు. బుధవారం గ్రామంలో, ఎస్సి కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పలు వివరాలు ఆరా తీశారు. ఎస్సీ కాలనీలో జల్లిపల్లి నాగన్న ఇంటికి వెళ్లి ఇంట్లో ఎవరెవరు ఉంటారు, ఏం పని చేస్తారు, పల్లెలో అందరూ కలిసిమెలిసి ఉంటారా, గొడవలు జరుగుతున్నాయా, జాతి పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంజప్ప ఇంటికి వెళ్లి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉందా, గ్రామంలో ఆలయం ఉందా, అందరూ వెళ్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా, అంటూ వివరాలు అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్, ఎస్పీలు వారింట్లో మంచినీరు తాగారు. ఈ సందర్భంగా గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, మెయిన్ రోడ్ నుంచి గ్రామానికి వచ్చే రహదారి వంపులు తిరిగిఉందని, దానిని మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ విషయమై స్మశాన వాటిక ఏర్పాటుకు భూమిని గుర్తించాలని, రహదారి మరమ్మతుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో, తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తదనంతరం గ్రామంలోని రామాలయంలోకి జిల్లా కలెక్టర్, ఎస్పీలు వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద ఆరుబయట రచ్చబండపై ప్రజలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలు సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కెకె.అగ్రహారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో చెప్పిన మేరకు ఏఏ గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయో అక్కడికి జిల్లా ఎస్పీతో కలిసి వస్తానని అనుకుని ఇక్కడికి రావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాల క్రితం రెండు గ్లాసుల పద్ధతి ఉండేదని, కులవారిగా మనుషులను విడగొట్టి తక్కువ, ఎక్కువ చూసేది ఉండేదని, ఇప్పుడు అది తక్కువ అయిందని, అయితే సంపూర్ణంగా ముగిసిపోలేదన్నారు. జిల్లావ్యాప్తంగా 50, వందల్లో కేసులు ఉన్నాయని, మన మనసులో నుంచి తక్కువ, ఎక్కువ అనే ఆలోచన తీసివేయాలన్నారు. ఇందుకు ముఖ్యమైనది చదువు అని, తప్పనిసరిగా పిల్లలను చదివించాలని, అందరూ చదవాలన్నారు. గ్రామంలో స్వేచ్ఛగా జీవించేలా వాతావరణం తయారు చేసే బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని, ఇందుకు చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు, తహసిల్దార్, గ్రామస్థాయి అధికారుల వరకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా భూముల సమస్య, శాంతి భద్రతల సమస్య, ఇతర సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భూమి సమస్యలు రాకుండా చక్కగా పనిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి దౌర్జన్యాలు, సమస్యలు రాకుండా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఎవరికైనా ఎటువంటి సమస్య ఉన్న నేరుగా జిల్లా కలెక్టర్, ఎస్పీలను, జిల్లా అధికారులను సంప్రదించి తెలియజేయవచ్చని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజల మేలు కోసం పనిచేయాలని, హక్కులను కాపాడడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు.

జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ పోలీస్ శాఖ నుంచి రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతినెల 30వ తేదీన గ్రామాన్ని తనిఖీ చేస్తూ పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎవరైనా వివక్షకు గురవుతున్నారా, వారిని దూషించడం, వారి భూమిని ఆక్రమించడం లాంటి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఉన్న నేరాలను తెలుసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్లు, జిల్లా ఎస్పీ ఎప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. జిల్లాలో గత పది నెలల కాలంలో 250 మంది వరకు ప్రమాదాల్లో మరణించడం జరుగుతోందని, ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ పెట్టుకోవాలని, తాగి బండి నడపరాదని, అతివేగంతో వెళ్లరాదని, చిన్నారులకు వాహనాలను ఇవ్వరాదని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు భూముల కొనుగోలుపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహన కల్పించుకుని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. పలువురు గ్రామస్తులు భూమికి సంబంధించి, ఇతర సమస్యలను తెలియజేశారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను అందరి చేత చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు, మండల ప్రత్యేక అధికారి మరియు ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపిపి సునీత, ఎంపీడీవో సల్మాన్ రాజ్,ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాస్, యల్లన్న, సాకే చిరంజీవి, ఎంఎండి ఇమామ్, సీఐ కరుణాకర్, ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, టిడిపి నాయకులు రామకృష్ణ గౌడ్, కనుమ నారాయణస్వామి, జూటూరు సంజప్ప, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

## బాణా సంచా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ కరుణాకర్.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదనంలో ఏర్పాటు చేసిన బాణాసంచా కేంద్రాలను బుధవారం స్థానిక తహసిల్దార్ కరుణాకర్ పరిశీలించారు. అనంతరం బాణాసంచా కేంద్రాల నిర్వాహకుల లైసెన్సులను ఆయన పరిశీలించి,పలు సలహాలు, సూచనలను వారికి తెలియజేశారు. కేంద్రాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ విక్రయాలు జరపాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాణాసంచ కేంద్రాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.

## డిపి హమాలి కార్మికుల సమస్యలపై వినతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు స్టేట్ ప్రెసిడెంట్ ఆరోగ్యం దస్సు మాట్లాడుతూ ,టెండర్ విధానం కాకుండా, డిపి హమాలీల సొసైటీకే టెండర్ అమలు అమలు చేస్తూ డిపి లోడింగ్ అన్లోడింగ్ కార్మికులకు న్యాయం చేయాలని , గత 9 ది సంవత్సరాలుగా డిపి హమాలీల సొసైటీ ద్వారానే విధులు నిర్వహిస్తున్నామని , ఇప్పుడు కొత్తగా టెండర్ పిల్చడం వల్ల కాంట్రాక్ట్ ద్వారా మా కడుపు కొట్టే పరిస్థితి కల్పించొద్దని తెలియజేస్తూ , డిపి హమాలీలకు న్యాయం జరగకపోతే పది రోజులు తర్వాత ఆందోళన పోరాటాలు చేపడతామని అప్పటికీ మా సమస్య పరిష్కారం కాకపోతే నిర్వాదిక సమ్మె లేక పోతామని , తెలియజేయడం జరిగినది, హమాలి అధ్యక్షులు కార్యదర్శులు గంగాధర్,షామీర్ భాష, హాజీవాలి, రామాంజినేయులు, పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సంక్షేమమే టీడీపీ లక్ష్యం

### – టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పీ కొండాపురం గ్రామంలో మంగ ళవారం టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ మాత్రమే కార్యకర్తలకు అండగా నిలిచి వారి సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ప్రమాదబీమా, విద్య, వైద్యం సదుపాయాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, మాజీ ఎంపీటీసీ జిం కల సంజీవకుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి పసల శ్రీరాములు, నాయకులు రంగస్వామియాదవ్, వలిపి రామాంజనేయులు, శివశంకర్, సుంకిరెడ్డి, రవి, మారుతి, రంగా, షేక్షావలి, రమేష్, నరసప్ప, లక్ష్మన్న, లక్ష్మయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర కార్పొరేషన్ పరిధి లోని 42వ డివిజన్లో మున్సిపల్ కార్మికులకు అలాగే వార్డు పారిశుద్ధ కార్మికులకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు. 42వ డివిజన్ నాయకులు నడిమొంక నాగరాజు ఆధ్వర్యంలో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతరం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య నగరపాలక కార్మికులకు తనవంతుగా సహకారం అందించాలని అండగా నిలవాలని అటువంటి లక్ష్యంతో దీపావళి పర్వదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నడిముంక నాగరాజు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఏపీపీ, న్యాయవాది మహబూబ్ ఖాన్, నాయకులు పురుషోత్తం, సల్మా , ఈ కార్యక్రమంలో పాల్గొని దుస్తులను పంపిణీ చేశారు.

## క్రికెట్ క్రీడాకారిణి తేజస్వినికి ఘన సన్మానం



కదిరి,మేజర్ న్యూస్ : పట్టణంలోని అటవీ క్షేత్రాధికారి వారి కార్యా లయ ఆవరణలో బుధవారం హరిత నేస్తం ఆధ్వర్యంలో సాధన స్కూల్ నందు చదువుతున్న క్రికెట్ క్రీడాకారిణి తేజస్విని ఘనంగా సన్మానిం చారు.కదిరి అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహ %శ్రీ%మూర్తి కుమార్తె తేజస్విని, ఇటీవల నెల్లూరు జిల్లా వెంకటగిరి లో జరిగిన అండర్ 15 జోన్ క్రికెట్ మ్యాచ్ లందు అత్య ధిక వికెట్లు సాధించి, ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. హరిత నేస్తం వ్యవస్థాపకుడు శ్రీ రాయసం హరి ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి అటవీ క్షేత్రాధి కారి గుర్రప్ప చేతుల మీదుగా క్రీడాకారిణి తేజస్విని తో పాటు కొచ్ నజీర్ని ఘనంగా సన్మానించారు. అలాగే క్రికెట్ క్రీడాసామగ్రిని కూడా అందజేయ డమైనది. ఈ సంద ర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, వారి మానసిక ఒత్తిడిని ఎదుర్కొన డానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామచంద్రారెడ్డి, దామోదర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి..

### – కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే సింధూర...



**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే సింధూర సంబంధిత అధికారులను ఆదేశించారు. సత్య సాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా ముందిస్తూ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ.ఎల్ విజయ సారథి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 15, 16 తేదీలలోపు అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలన్నారు.పుట్టపర్తికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రశాంతి నిలయం తదితర ప్రాంతాలలో పూర్తి ఆర్టీసీ శాఖ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విమానాశ్రయం నుండి పుట్టపర్తి వరకు రహదారికి ఇరువైపులా ముళ్ళ కంపలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ నవంబర్ 18 నుంచి 24 వరకూ సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలాన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మరమ్మతు పనులు, పెండింగ్ పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న హొటళ్లు, లాడ్జీలు, షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ప్రశాంతి నిలయంలో ఎలాంటి మాదక ద్రవ్యాలు వాడకం లేకుండా చూడాలన్నారు. పార్కింగ్ కుఅనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతిరోజూ పారిశుధ్య పనులు, అవసరమైనచోట బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రస్ట్ సభ్యులు చలం మాట్లాడుతూ 18 తేదీ నుండి 24 తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, సుమారు 20వేల వరకు భక్తులు రావచ్చని తెలిపారు, ప్రత్యేక మెడికల్ క్యాంపు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ,ట్రస్ట్ ప్రతినిధులు సీవీ వాసుదేవన్, కోటీశ్వరరావు, చలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జపానందస్వామికి ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు..

### – వరద బాధితులను ఆదుకునేందుకు వచ్చిన జపానంద స్వామి

### – కర్ణాటక తరహాలో అనంతపురంలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టాలని వినతి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ రామకృష్ణ సేవాశ్రమం వ్యవస్థాపకులు శ్రీ జపానంద స్వామికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. కర్ణాటక ప్రాంతంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న జపానంద స్వామి...ఇటీవల అనంతపురంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వరదలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్.అండ్.బి అతిథి గృహంలో స్వామీజీ ఎమ్మెల్యేలు దగ్గుపాటి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి లతో ఆయన సమావేశమయ్యారు. ఆయన అందించే నిత్యవసర సరుకులు గురించి వివరించారు. ముందుగా అందరికీ టోకెన్లు ఇచ్చిన తర్వాత నిత్యవసరాలు పంపిణీ చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో వరద నీరు వచ్చి కొంతమేర నష్టపోయారని.. వారిని ఆదుకునేందుకు స్వామీజీ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కొక్కరికి 2,500 రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు అందిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక ప్రాంతంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న స్వామిజీ.. అనంతపురం నగరంలో కూడా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పనులను తనిఖీ చేసిన డ్వామా పిడి సలీంబాష

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం సింగనమల మండల పరిధిలోని నాయనవారిపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పిడి సలీం భాష తనిఖీ చేశారు. కూలీల హాజరు పట్టికను పరిశీలించి ఎంత వేతనం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉల్లికల్లు గ్రామపంచాయతీలో రోడ్ల పనులను తనిఖీ చేశారు. పనుల నాణ్యతలో రాజీ పడకూడదని ఆదేశించారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### – ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ మంజువాణి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం లో ప్రజలు రోగాల బారిన పడి ప్రభుత్వాసుపత్రికి వస్తే మెరుగైన వైద్యం అందించాలని సత్యసాయిజిల్లా డిఎంహెచ్ఓ మంజు వాణి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిని డీఎంహెచ్ఓ మంజు వాణి తనిఖీ చేశారు. తొలుత సిబ్బంది హాజరు పట్టికను , ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై డీఎంహెచ్ఓ వైద్యాధికారిణి మోనా ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. సిబ్బంది పనితీరుపై డి ఎం హెచ్ ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రోగుల వార్డులను, మందుల గదులను, ల్యాబ్ ను పరిశీలించి రోగులకు అవసరం అయ్యే మందులను ఆసుపత్రిలో నిల్వ ఉండేలా చూడాలని సిబ్బందికి సూచిం చారు. రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వారికి వైద్య సేవలను అందించాలని ఆమె సూచించారు. ఆసుపత్రిలో తగినన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ నాగేంద్ర నాయక్, వైద్యాధికారిణి మోనా, అపర్ణ, సిహెచ్ఓ బావ ఫక్రుద్దీన్, వైద్య సిబ్బంది నాగమ్మ, జిలాన్ భాష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కృషి

**-.టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి..**



**రామగిరి మేజర్ న్యూస్:** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసీ పల్లి పంచాయతీ తిమ్మాపురం గ్రామం నందు రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందిస్తున్న డ్రిప్ పరికరాలను తెలుగుదేశం శ్రీ ఎల్ నారాయణ చౌదరి చేతుల మీదుగా రైతు తిమ్మాపురం గొల్ల కృష్ణప్పకు అందివ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంసీ పల్లి మాజీ సర్పంచ్ బిల్లే ముత్యాలన్న ,బ్యాంక్ ఆదినారాయణ ,గొల్ల కృష్ణప్ప, పరంధామ ఎస్ గంగాధర ,దూదేకుల పక్రుద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు ,మంగాపురం శ్రీనివాసులు, జయరాములు తదితర నాయకులు పాల్గొన్నారు

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు ధర్మవరం తాసిల్దార్ నటరాజ్ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ వివరాలను తెలుపుతూ ధర్మవరం రూరల్ లో మొత్తం 49 పోలింగ్ స్టేషన్లో కలవని, ఇందులో పురుషులు 17,246 కాగా మహిళలు 17,379, ఇతరులు 01 వెరసి 34,626మంది కలరని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలో 108 పోలింగ్ స్టేషనులకు గాను పురుషులు 52,011 కాగా మహిళలు 53,503, ఇతరులు 14మంది వెరసి 1,05,528 మంది ఓటర్లు ని తెలిపారు.

## సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బి శ్రీనివాసులు అనే బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 19, 20వ తేదీలలో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించినటువంటి సెలెక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థి తమిళనాడు ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ నెల 31వ తేదీ నుండి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనందు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంతత కోసమే ప్రత్యేక నిఘా



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** క్షణికావేశాలకు లోనై గ్రామాలలో ఘర్షణలకు దిగకుండా ప్రశాంతంగా జీవించాలని ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం రాత్రి రంగేపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాంపై గ్రామ ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేసుకోకుండా వాస్తవంగా వివక్షతకు గురై ఉంటే ఫిర్యాదులు చేయాలన్నారు. ఎక్కడైనా కులవివక్ష కు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, ఎస్ఐ రమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ వెంకట రమణ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే టపాసులు విక్రయించాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన టపాసుల కేంద్రాలను బుధవారం ఎస్ఐ బాబు , సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా టపాసుల విక్రయించే వారు నిబంధనలు తప్పక పాటించాలని అధిక ధరలకు అమ్మకూడదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలను నడిపినట్లయితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్యాన్సర్ పేషెంట్‌కు రూ.10వేలు ఆర్థిక సహాయం

**- తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గానికి సంబంధించిన అనిజ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాదులో గల బసవతారకం హాస్పిటల్ కి ట్రీట్మెంట్ కోసం వెళ్లడానికి డబ్బులు లేక తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి నీ సంప్రదించగా వెంటనే స్పందించిన తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు దాతల సహకారంతో హైదరాబాద్ వెళ్లడానికి క్యాన్సర్ పేషెంట్ అనిజ కూతురికి పదివేల రూపాయలు ఖర్చులకు అందించడం జరిగింది జరిగింది అని తారక్ట్రైత అధ్యక్షులు అంకె రామాంజి తదుపరి వారు మాట్లాడుతూ అంతేకాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది నిరుపేదలకు వృద్ధులకు, వికలాంగులకు, చిన్నారులకు, సహాయం చేయడంలో తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు అందరూ కలిసి చాలామందికి సహాయం అందించడం జరిగిందన్నారు. ఈనెల 29వ తేదీనశ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన మధుప్రియ అనే ఒక చిన్న పాపకు చాలా సీరియస్ గా ఉండి అనంతపురం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలుసుకొని వెంటనే వారికి పదివేల రూపాయలు సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలా ఎంతో మందికి సహాయం అందిస్తున్న తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజికి ట్రస్ట్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 1న మంత్రి సత్య కుమార్‌యాదవ్ ధర్మవరం రాక



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరం రానున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నట్లు ఎన్ డి ఏ కూటమి నాయకుల పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. ఉదయం 9:20 నిమిషాలకు ధర్మవరం, పిఆర్ టీ సర్కిల్ లక్ష్మీ ఏజెన్సీస్ నందు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 10 గంటలకు ధర్మవరం మండలం రేగటిపల్లి చెరువు వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు.11:00 గంటలకు రేగాటిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.11:30 ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామం బ్రిడ్జిను సందర్శించి ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం లోని మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం చెరువును సందర్శిస్తారు.సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం చెరువు వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్టు పాఠశాల హెడ్మిస్టర్ సుజాత తెలి పారు. ఈనెల 28న అనంతపురంలోని ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ పాఠశాలలో 9వతరగతి చదువుతున్న వైష్ణవి, 8వ తరగతి చదువుతున్న ఐశ్వర్యలు ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. వీరు కర్నూల్ జిల్లా నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో నవంబరు 3,4,5 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల హెడ్మిస్టర్ తోపాటు ఉ పాధ్యాయులు అబినందించారు.

## ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య



**ధర్మవరం మేజర్ న్యూస్:** కడుపు నొప్పి తాళలేక ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నసంఘటన కేతిరెడ్డి కాలనీ ఎల్-3లో బుధవారం చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ తెలిపిన వివరాల మేరకు... కేతిరెడ్డికాలనీ ఎల్-3కి చెందిన నూర్జహాన్(37) రేషం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. ఈమె భర్త ఖాదర్ బాషా మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి ఇద్దరు కుమారులు షెక్షావలి, షాషావలిలతో కలిసి కాలనీ ఎల్-3 ఉంటోం ది. అయితే గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాదపడుతోంది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం నూర్జాహన్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు టూటౌన్ సీఐ రెడ్డప్ప సంఘటనా స్థలానికిచేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## టపాసుల దుకాణాలను పరిశీలించిన సీఐ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని ఏస్ఏపిఎస్ జూనియర్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను తన సిబ్బందితో కలసి సిఐ బోయశేఖర్ దుకాణా లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జరిచేసిన నిబంధనలను ప్రతి దుకాణదారుడు తప్పకుండా పాటిం చాలని తెలిపారు. అలాగే ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని టపాసులు దుకాణాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గాకు, స్మశానానికి దారి కల్పించాలని మంత్రికి వినతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈద్గా, స్మశానంకు వెళుటకు దారి కల్పించాలని బుధవారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ చేనేత శాఖ మంత్రి ఎస్ సవితమ్మకు మైనార్టీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పి ంచారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వానవోలు గ్రామంలో ఈద్గా మరియు శ్మశానం కలదు. ఇంతకు ముందు భూములు పెద్ద భూస్వాములకు ఉండేను, మేము స్మశానమునకు ఎటుపోయినా ఎవరు అభ్యంతరములు చెప్పలేదు. ఇప్పుడు ఈ భూస్వాముల నుంచి భూములు వేరేవారు కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు భూములు కొన్న వారు మీకు దారి లేదు, మేము మీకు దారి వదలమని చెబుతున్నారు. కావున మా మీద కనికరించి మాకు శాశ్వతమైన దారిని చూపించాలని కోరుతున్నామన్నారు.

# టపాసులతో అప్రమత్తంగా ఉండండి

## యువతి, యువకులను హెచ్చరించిన పోలీసులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో దీపావళి టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలని రూరల్ సీఐ కే.వెంకటరమణ ఆదేశాల మేరకు దీపావళి పర్వదినమున టపాసులు కాల్చే సమయంలో జరిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డిప్రజలకు వివరించారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో చిన్నచిన్న తప్పిదాలు జీవితాన్ని చీకటిగా మార్చే ప్రమాదం ఉందన్నారు. టపాసులు వల్ల వచ్చే విషవాయువు వల్ల ఊపిరితిత్తులు, ఆస్తమా సమస్యలు వస్తాయన్నారు. టపాసులు నుంచి వచ్చే శబ్దం 100– 120 డిసిబుల్స్ వరకు ఉంటుందని, చెవి 50 డిసిబుల్స్ శబ్దాన్ని వినగలుగుతుందని, టపాసుల శబ్దంకు శాశ్వత వినికిడి సమస్య వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెవులకు రక్షణగా ఇయర్ ప్లగ్స్ ఉపయోగించుకోవాలన్నారు. హాస్పిటల్స్ ప్రాంతాలలో టపాసులు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చే సమయంలో కాళ్లకు చెప్పులు ధరించి, సమీపంలో బకెట్లలో నీటిని ఉంచుకోవాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు ప్రమాదాలు జరగకుండా పక్కనే ఉండాలన్నారు. నేరుగా అగ్గిపుల్లలు వాడకుండా కొవ్వొత్తులు, అగరబత్తులు, సహాయంతో కాల్చాలన్నారు.

# విశ్వకర్మకు దరఖాస్తు చేస్తున్న అర్హులకు సక్రమంగా రుణాలు మంజూరైన చర్యలు చేపట్టాలి..

## – కలెక్టర్‌ను కోరిన హసనాపురం చంటి



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ. ఎస్. చేతన్ అధ్యక్షతన బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్స్, ఎమ్మేస్ ఎంఈ, డిఐసి, ఏపీఐఐసీ వివిధ శాఖకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్య క్షులు హసనాపురం చంటి మాట్లాడుతూ విశ్వకర్మ యోజనకు నమోదు చేసుకున్న వారికి ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ అప్రూవల్ ఇవ్వడం లేదని, అలాగే సచివాలయ సిబ్బంది కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని, ట్రైనింగ్ సెంటర్ నందు సరైన సదుపా యాలు లేవని, ట్రై నింగ్ వచ్చిన వారికి స్టైఫండ్ ఇవ్వ లేదన్నా రు. దయచేసి బ్యాంకర్స్ లక్ష రూపాయలు వరకు ఇవ్వాలని విశ్వకర్మ యోజన లబ్ధిదారులు కోరుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అలాగే వివిధ శాఖల కు సంబంధించి అధికారులు పాల్గొన్నారు.

# బదిలీ అధికారులకు ఘన సత్కారం



పామిడి, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం బదిలీ అధికారులకు సర్పంచుల ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... మండలంలో విధులు నిర్వహించి ఇతర ప్రాంతా లకు బదిలీ అయిన అధికారులను సత్కరించడం, బదిలీపై వచ్చిన అధికా రులను స్వాగతించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సభలో ఆయా అధికారులు మండల అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓఆర్డీ శశికళ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు హరినాథ్, షేక్షావలికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీపీఓ తేజ్యోత్స్న, ఈఓఆర్డీ కృష్ణకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తిరుపాల్ నాయక్, ట్రాన్స్ కో ఏఈ మధుసూదన్, ఎంపీపీ మురళిమోహన్రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మూలి నాగేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్చౌదరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు మృతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజేగానిపల్లిలో యువకుడు సురేష్ (38) తన నివాసంలో ఇంట్లోఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. పాఠశాల నుంచి వచ్చిన తన పిల్లలు చూసికుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. నిరంతరం అప్పుల వారి వేధింపులతోనే సతమతం అయ్యే వారిని బోరున విలపిం చారు. పోలీసులు గ్రామానికి చెందిన పరిశీలించి ఆపై పోస్టుమార్టం నిమిత్తం భౌతికకాయాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మబ్బుల్ బాషా తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** ఆరోగ్యమే మహా భాగ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జిల్లా వైద్యాధి కారిని మంజుల వాణిలు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సమాజ మార్పుల వల్ల వాడుతున్న ఆహారం నీటి పరిస్థితుల వల్ల అనేక జబ్బులు మనిషికి వస్తున్నా యని, వాటి నిర్మూల నకు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఏదైనా జబ్బు వచ్చిన వెంటనే సంబంధిత ప్రభుత్వ డాక్టర్ను సంప్రదించి పరీక్ష చేయించు కోవాలని తెలిపారు. ఇలాంటివి ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకొని కాంచిన వేడి నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అందుకు నిత్యం సరైన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే నిత్యం ప్రజలకు అందుబా టులో ఉండి ప్రజలకు సేవలు అందించిన ప్పుడే అలాంటి వైద్యులకు సమా జంలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపా రు. ఆసుపత్రిని పరిశు భ్రంగా ఉంచుకొని మెరుగైన వైద్య చికిత్సలు అందించా లని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవ ర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు జబ్బుతో ఉన్న రోగి డాక్టర్ ను దేవుడితో కొలుస్తారని పేర్కొన్నారు. మారు తున్న కాలానికి అనుగుణంగా మనిషి ఆరోగ్యపు అలవాట్లు మార్చుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ప్రతి పేద వాడికి ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సేవలు అందిస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ , డీ ఐ ఒ నాగేంద్ర నాయక్ ,ఓడి చెరువు మండల వైద్యాధికారులు భాను ప్రకాష్ కమల్ రోహిత్, ఆర్ అండ్ బి ఈ సంజీవయ్య డిఏ కంబగిరి స్వామి , టీడీపీ మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, పీట్లా సుధా కర్ కాంట్రాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ నరేంద్ర ప్రసాద్ ,టీడీపీ ,జన సేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బడుగుల రక్షణ సంక్షేమానికి పలుచట్టాలు

## – సిఐ శ్యామారావు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : బడుగుల సామాజిక భద్రత, సమాజంలో వివక్షతకు గురికాకుండా, అంటరానితన నిర్మూలన, అగ్రవర్ణాల దాడులకు గురి కాకుండా వారికి సమాజంలో తగిన ప్రాధాన్యత కల్పించడానికి, వారి హక్కుల పరిరక్షణకు రాజ్యాంగ బద్ధంగా పలు చట్టాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు బుధవారం మండల పరిధిలోని సంకేపల్లి లో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో సిఐ శ్యామా రావు తెలిపారు. సమాజంలో అనాదిగా వర్ణ వివక్షతకు అంటరాని తనానికి అగ్రవర్ణాల దౌర్జన్యాలకు, సాధా రణ పౌర హక్కులు సాగితం పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న బడుగుల రక్షణ, సమాజంలో సమాన హోదా, దాడుల నుండి రక్షణకు ప్రభుత్వం పలు చట్టాలు అమలు చేస్తుందన్నా రు. గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వివక్షత దౌర్జన్యాలు ఏమైనా ఉన్నా తమ దృష్టికి తేవాలని అలాగే వారి ఆస్తుల పరిరక్షణ వారి హక్కుల పరిరక్షణ మౌలిక వస్తువుల కల్ప నా వంటివి ఏర్పాటు చేయడానికి పోలీసు రెవెన్యూ సిబ్బంది కృషి చేస్తారన్నారు. ప్రభుత్వం వారి రక్షణ, హక్కుల సాధన కోసం కల్పించే చట్టాలను వినియోగించుకోవాలని వాటిని దుర్వినియోగం చేయడం తగదన్నారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయ సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని వీటి కోసం ప్రతి నెల 30, 31వ తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ ఏర్పాటు

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శీతిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ ఆధార్ కార్డు లో తప్పులు సరి చేసేందుకు ఆధార్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆధార్ క్యాంపుకు వచ్చే విద్యార్థులు తమ ఆధార్ కార్డు, పదవ తరగతి మార్క్స్ కార్డ్, లేదా పదో తరగతి టి సి తీసుకుని వచ్చి ఆధార్ లో తప్పు ఒప్పులను సరి చేసుకునేందుకు ఆధార్ ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఆధార్ క్యాంప్ ప్రతినిధి అశోక్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



# జిల్లా వైద్యాధికారిని సన్మానించిన వైద్యులు



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ఎస్ అఫ్తాఫ్, డాక్టర్ ఆశ్రీతలు స్థానిక ఆసుపత్రి నందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువాణిని సన్మానించారు. తలుపుల ఆసుపత్రికి, కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా 29 లక్షల రూపాయల అధునా తన వైద్య పరికరాలను పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో తెప్పిం చడం జరిగింది. వీటిని పరిశీలించుట కొరకు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువాణి , డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర నాయక్ తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పర్యవేక్షిం చారు. డిఎంహెచ్వో మాట్లాడుతూ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే తలుపుల పీహెచ్సీ కి ఇప్పించిన వైద్య పరికరాలను ఉపయోగించి, తలుపుల ప్రజలకు మంచి వైద్యం అందించాలని తెలియచేశారు. ఆసుపత్రి నందు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించి రిపోర్ట్లో , తలు పుల ఆసుపత్రి 100 శాతం సాధించి, జిల్లాలోనే మొదటి స్థానం లో ఉన్నందుకు సిబ్బందిని, జిల్లా వైద్యాధికారి అభినందించారు. 29 లక్షల రూపాయల వైద్య పరికరాలను తలుపుల ఆసుపత్రికి కి తెప్పించిన డిఎంహెచ్ ఓ వైద్యాధికారులు, సిబ్బంది, దుస్సాలవలతో పూల హారాలతో, మోమెంటులతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :పండవమే వంక ఉద్భృతితో ముంపుకు గురైన అనంతపురము రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయి తీలో వైఎస్ఆర్ కాలనీ వరద బాధిత కుటుం బాలకు స్వామి జపానం దస్వామి ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు, తుంకూరు యూనివర్శిటి వీసీలు కూడా వరద బాధితులకు సరుకులను పంపిణి చేశారు. వరద బాధితులకు చేయూత ఇచ్చిన జపానందస్వామికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అనంతపురము రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది, టిడిపి ఉప్పరపల్లి సర్పంచ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




## వేరుశనగ, కంది పంటల్లో తెగుళ్లపై రైతులకు అవగాహన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని మన్నీల, ఉప్పరపల్లి గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతు బండి నారాయణస్వామి పొలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు కంది, వేరుశెనగ పంటలకు మారకమాచ్చల పురుగు కోస ఆసిఫేట్ 1.5 గ్రామ్స్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి రసం పీల్చే పురుగుల ఉధృతికి రెండు 2ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పూత లేత కాయ దశలో పిచికారి చేసినట్లయితే నివారించుకోవచ్చునని తెలిపారు.వీటితో పాటు ఉద్యానశాఖ,మైక్రో ఇరిగేష్ శాఖ అధికారులు రామాంజినేయులు, హరితలు కూడా పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు లక్ష్మీదేవి, రైతులు బండి నారాయణస్వామి, కుమ్మర బాలవేంకటరాముడు, జూటూరు రామాంజినేయులు, గంగులప్ప, గోపాల్, ఓబు లేసు, మద్దిలేటి, రోగప్ప, లోలూరు నారా యణస్వా మి, ఎబ్బిలి పోతన్న కిష్టప్ప రైతులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,







## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు , జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ పి జగదీష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపా వళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణసంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని... పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## ఎస్సీ, ఎస్టీల
# నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- షెడ్యూల్ కులాలు, తెగల ప్రజలకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారాలనుపూర్తిస్థాయిలో అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురము మేజర్ న్యూస్ :** షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక , గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. మెప్మా శాఖ పరిధిలో బ్యాంకు లింకేజీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు మరింత లబ్ధి చేకూర్చాలని, పీఎం స్వానిధి కింద మరింత దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎవరు బడి బయట ఉండకుండా బడిలో ఉండేలా చూడాలన్నారు. బలహీన వర్గాలకు సహాయం చేయాలని, ఉద్యాన శాఖ కింద పథకాల లబ్ధి చేకూరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి 100 శాతం అందించాలని, వచ్చే మార్చి 31వ తేదీ నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతి రెండు నెలలకు కూడా పథకాల అమలు పురోగతిలో ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన లబ్ధి తప్పనిసరిగా అందించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఆయా శాఖలలో స్పష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎస్టీ కార్పొరేషన్ ఈడి, జిల్లా సిరికల్చర్ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టు పరిశ్రమ షెడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాక్ యార్డ్ పౌల్ట్రీకి సంబంధించి డిఆర్డిఏ పిడి, ఎస్టీ కార్పొరేషన్ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి కేటాయించిన లక్ష్యాన్ని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను చేరుకునేందుకు వేగంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రావాల్సిన నిధులు అందించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, పాఠశాలలు, హాస్టల్ లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, కుళాయిల ఏర్పాటు, అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.నవంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని, పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా టాప్ త్రీ లో ఉండాలన్నారు. పెన్షన్ల పంపిణీ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎఫ్పి షాపులను పరిశీలన చేయాలని డిఎస్ఓకు సూచించారు.

ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం భాష, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఈఓ ప్రసాద్ బాబు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, సంబంధిత శాఖల అధికారులు, మెంబర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ సంవత్సర
# విద్యార్థులకు స్వాగత వేడుకలు

- ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డిగ్రీ నందు విద్యను అభ్యసిస్తున్న ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు ద్వితీయ తృతీయ సంవత్సరపు విద్యార్థులు స్వాగత మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సంతోషంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని, చదువుతో పాటు అన్ని విషయాలలో ముందంజలో ఉండే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. తదుపరి చదువు పట్ల ఉండాల్సిన వివిధ పద్ధతులను తగిన సూచనలను ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్ప వాహన రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతల సహాయం కోసం ఎదురుచూపు

-పాప ఆరోగ్యానికి సహాయం చేయాలని కోరుతున్న తల్లిదండ్రులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రాంనగర్ కు చెందిన రెడ్డమ్మ బేల్దారి వెంకటేష్ దంపతుల కూతురు మధు ఒకటవ తరగతి చదువుతున్న 6 సంవత్సరాలు ఈ పాపకి డెంగ్యూ జ్వరం వచ్చి తలలో నీరు దిగిందని డాక్టర్లు తెలియజేశారు. ఐతే ఇప్పుడు అనంతపురం స్టార్ కిడ్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో ఆదివారం నుంచి చికిత్స పొందుతున్నది. దాదాపు ఇప్పటికే 90 వేల దాకా ఖర్చయింది అని,ఇంకా రెండు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు అని తల్లిదండ్రులు తెలిపారు. బేల్దారి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటేష్ కుటుంబం ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దయచేసి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని పాప ఆరోగ్యానికి సహాయం చేయాలని కోరుచున్నారు. సెల్ : 9346783706, పాపమేన మామ ఫోన్ పే : 9949677023 అందరూ స్పందించి సహాయం చేస్తారని ఆశిస్తున్నారు.

# డిఎస్సీ అభ్యర్థులకు ఆఫ్ లైన్‌లో పరీక్ష నిర్వహించాలి..

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు విన్నవించిన యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న రోజునే మొదటి సంతకం చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ నవంబర్లో విడుదల కానుంది. డిఎస్సీ పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహిస్తే డిఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు సమాన న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి పత్రికాముఖంగా విన్నవించారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ కార్యాలయములకు ఈమెయిల్ ద్వార వేరు వేరు వినతి పత్రాలను కూడ పంపించారు. ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి మాట్లాడుతూ.. డిఎస్సీ పరీక్ష ఆన్లైన్లో ఒక సబ్జెకు అభ్యర్థులకు ఒక్కసారే నిర్వహించలేరు కాబట్టి వేరు వేరు ప్రశ్నాపత్రాలు రావడం జరుగుతుంది. ఎస్జీటీ వారికైతే ఐదారు ప్రశ్నాపత్రాలు వేరువేరుగా వస్తాయి. దీనివలన సులభంగా ప్రశ్నాపత్రం వున్న అభ్యర్థులకు మేలు జరిగి ఉద్యోగం వస్తుంది ప్రశ్నాపత్రం కఠినంగా వున్న అభ్యర్థులు వెనుకబడి అన్యాయంగా ఉద్యోగం కోల్పోయే అవకాశం వుంది కాబట్టి అందరికి సమాన న్యాయం జరగాలంటే డిఎస్సీ పశ్నాపత్రంను ఆఫ్లైన్ ద్వారానే నిర్వహించాలని ఎస్.గైబువల్లి కోరారు.

## జూనియర్ కళాశాలల్లో
# మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరించాలి




-భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలులోకి తెచ్చి పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ జిల్లా కమిటీ సభ్యుడు సోము, మండల అధ్యక్ష కార్యదర్శులు హిరణ్య, నందు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులతో కలిసి స్థానిక జూనియర్ కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా కు అందజేశారు. అన్ని రకాల విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.3480 కోట్లు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని, వాటిని తక్షణమే విడుదల చేసి తమ హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభమైందని, 1, 3, 5సెమిస్టర్ పరీక్ష నిర్వహణకు ఫీజులు చెల్లించాలని సంబంధిత యూనివర్సిటీలు సర్కులర్ జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలని ప్రైవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించే దిశగా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, సాయికుమార్, శివ, ఆది, అశోక్, వీరేష్, ముజ వెబ్, విష్ణు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దీపావళి శుభాకాంక్షలు

-ఈ దీపావళి మీ జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకోవాలి..
-టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి
-కాలుష్యరహిత టపాసులు మాత్రమే కాల్చాలని విజ్ఞప్తి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి కి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే దీపావళి అన్నారు. చీకట్లను పారద్రోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలన్నారు. సరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణాసంచా వెలుగులతో కుటుంబాలు సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కోటి కాంతుల చిరునవ్వులతో జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. సురక్షితంగా బాణసంచాను కాల్చి, పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ దీపావళి సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ఈ దీపావళికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా దగ్గుపాటి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం ఇది అని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకండి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో దీపం-2 పథకం ద్వారా 5,36,289 గ్యాస్ కలెక్షన్లకు ఉచిత పథకం ద్వారా లబ్ధి చేకూరనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేయుటకు ఈనెల 31వ తేదీ నుండి శ్రీకారం చుట్టనుందన్నారు.ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్ తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని, ఈ పథకము దీపావళి పండుగ పురస్కరించుకొని ఈనెల 31న ప్రారంభమవుతుందన్నారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా చెల్లించవలసి ఉంటుందని, ఆ తరువాత అర్హులైన లబ్ధిదారులకు వారు గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన పైకం మొత్తము తిరిగి 2 రోజులలో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయబడుతుందన్నారు. ఈ పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్ధిదారులు నుండి వచ్చే 2025 సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు వారి గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. వినియోగదారులకు గ్యాస్ బుకింగ్ చేసుకోవడానికి 5 నెలలపాటు సమయం ఉంటుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్ ను బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లో లబ్ధిదారులకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు. గ్యాస్ ఏజెన్సీ ల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించా లని, 5 నెలల సమయం ఉంటుందని వివరించాలన్నారు. ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరిచి పంపాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లు ఉచితంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏప్రిల్ నుండి జూలై వరకు, ఆగస్టు నుండి నవంబర్ వరకు, డిసెంబర్ నుండి మార్చి వరకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంపై ఏమైనా అభ్యంత రాలు గాని,సూచనలు గాని, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకమును లబ్ధిదారులు గృహ అవసరాలకు వినియోగించుకుని ఎటువంటి అవకతవకలకు గాని బ్లాక్ మార్కెట్ లో అమ్ముటకు గాని పాల్పడరాదని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్ ఉన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు WhatsApp/Skype ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని... అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా కాల్స్ మరియు వీడియో కాల్స్ తో సైబరు మోసగాళ్ళు ప్రజలకు వల వేస్తున్నారన్నారు. ప్రజలను భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు మోసగాళ్ళు ప్రజల మొబైల్స్ కు ఫోను చేసి తాము ఫెడెక్స్ లేదా బ్లూ డాట్ కొరియర్స్ నుండి మాట్లాడుతున్నామని...చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి కొంత సమాచారాన్ని ముందుగా మనకు తెలిపి, మనం బుక్ చేసిన కొరియర్ పార్సిల్లో నిషేధిత మాదక ద్రవ్యాలు, ఫేక్ పాస్ పోర్టు, బంగారం బిస్కెట్లు ఉన్నాయని, మీ ఆధార్ కార్డు పై ఉన్న SIM CARD/Bank Ac ఉపయోగించి మనీ ల్యాండరింగుకు పాల్పడుతున్నట్లుగా గుర్తించినట్లు నమ్మబలుకుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలను థైవాన్, ఇరాన్, చైనా వంటి దేశాలకు పంపుతున్నారని నిర్ధారణ అయ్యిందని...కేసు కూడా నమోదయ్యిందని, విచారణ నిమిత్తం తాము సూచించిన సుదూర ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందన్న సమాచారంను అందిస్తారన్నారు.

అంతేకాకుం డా.. సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా కస్టమ్స్ ,ED,RBI లేదా పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారన్నారు. తదుపరి సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సిబిఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా తనను పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును పంపి, బుక్ చేసిన పార్సిల్ లో మాదక ద్రవ్యాలు ఉన్నాయని, బంగారం, నకిలీ పాస్ పోర్టువంటి వస్తువులున్నాయని, కేసు కూడా నమోదయ్యిందని, దర్యాప్తు నిమిత్తం తమ వద్దకు రావాల్సి ఉంటుందని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్ లో లేదా WhatsApp Video కాల్ ద్వారా దర్యాప్తకు హాజరుకావాలని సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళ పంపిన లింకును క్లిక్ చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతాల్లోని నగదు చోరీకి గురవుతుందన్నారు. మరి కొన్నిసార్లు తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా గోప్యంగా వుంచాలని చెప్పి, తమపై నమోదైన కేసులో సహాయం చేస్తామని, చర్యలు నిలిపేస్తామని నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, ఖాతాలో డబ్బును కాజేస్తారన్నారు. ఫోన్లో వాట్సాప్, స్కైప్ వంటి యాప్ల ద్వారా వీడియోకాల్స్ చేసి సిబిఐ, కస్టమ్స్ పోలీసు అధికారిగా నమ్మించి, నకిలీ పత్రాలతో బెదిరించి, జైలు పేరు చెప్పి ప్రజల్ని భయపెట్టి అందినంత సొమ్మును తమ ఖాతాలకు జమ చేసుకుంటారని తెలిపారు.

కావున...ప్రజలందరూ ఇటువంటి సైబరు మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫెడెక్స్, బ్లూడాట్ వంటి కొరియర్ సర్వీసులు, డిజిటల్ అరెస్టు, బిట్ కాయిన్ పేరుతో వచ్చే నకిలీ కాల్సును, వీడియో కాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దన్నారు. ఈ తరహా సైబరు మోనగాళ్ల కాల్స్ కు భయపడాల్సిన పని లేదన్నారు. ఇటువంటి కాల్స్ కు ప్రజలెవ్వరూ స్పందించ వద్దన్నారు. ఆయా నంబర్లు నుండి వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలన్నారు. సైబరు మోసగాళ్ళు వీడియో కాల్ విచారణ అంటే భయపడవద్దని, విచారణ చేస్తున్నామని చెప్పేవ్యక్తుల వివరాలు, సమాచారాన్ని నిర్భయంగా అడిగి తెలుసుకోవాలని, విచారణ నిమిత్తం అవసరమైతే పోలీసు స్టేషనులోనే కలుద్దామని తెలపాలన్నారు.

మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో https://cybercrime.gov.in/ కు రిపోర్టు చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారు

గార్లదిన్నె మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి ఇంట్లో దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని ఆమె ప్రజలకు పిలుపు నిచ్చారు. చీకటి మీద వెలుగు చెడుమీద మంచి, దుష్ట శక్తులపై దైవభక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు. ప్రతి ఇంటా సకల శుభాలు, సౌభాగ్యాలు కలగాలని, కోటి ఆనందాల దీపాలు వెలగాలని ఎమ్మెల్యే కోరారు.





## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంధుల నూతన జంటకు దీపావళి కానుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేది గురువారం నాడు సాయి ట్రస్ట్ ఆద్వర్యం లో అంధుల వివాహం తపోవనం లోని చిన్మయ జగదీశ్వర ఆలయం లో ఘనంగా జరిగిన విషయం విదితమే. ఈ నూతన అంధుల జంటకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 15వేల రూపాయలు విలువ గల స్పీకర్ మరియు మైక్ లు వారి జీవానదరం కొరకు పాటలు పాడుటే వారి వృత్తి కనుక అందచేయటం అయినది. అంతే కాకుండా %జీచీుఖ% రోడ్ లో ఒక ఇంటిని బాడుగకు ఇప్పించి అడ్వాన్సు చెల్లించారు. ఈ నూతన జంట సంసారం జీవితం ప్రారంభించుటకు వారికి కావాల్సిన 15వేల రూపాయలు విలువ గల వంట సామాగ్రి,ఇంటికి కావాల్సిన వస్తువులను సాయి ట్రస్ట్ తరుపున వారికి సమకూర్చి ఈ దినం దీపావళి కానుకగా నూతన అంధుల జంటకు సాయి ట్రస్ట్ కార్యాలయంలో అందచేసామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అంధ ఉద్యోగుల సంఘం అద్యక్షుడు జలంధర్ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ అఫ్ బ్లైండ్ వెంకట నారాయణ, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర,నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## నూతన డిఇఓ ప్రసాద్ బాబుకు ఎపి వైయస్ఆర్ టిఎఫ్ శుభాకాంక్షలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన డిఇఓ యం. ప్రసాద్ బాబుని ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. సురేష్ కుమార్, జిల్లా నాయకులు పి.జె.వి. భాస్కర్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, వీరాంజనేయులు,త్యాగరాజు తదితరులు కలిసి దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్ బాబు గతం లో అనంతపురం జిల్లా లో పనిచెసిన అనుభవం తో 10 వ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలని, జిల్లా స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు.



## పశుసంపద దేశ సంపద.. వాటిని రక్షించుకుందాం : ఎంపిపి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గతంలో పశుసంపద ఆధారంగా దేశ ఆర్థిక పరిస్థితి గుర్తించే వారిని ప్రస్తుత సమాజంలో వివిధ కారణాల వలన పశుసంపద క్షీణిస్తూ తన ఉనికి కోల్పోయే పరిస్థితి నెలకొందని, వీటిని పునరుద్ధరిం చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు, రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తోందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పశువైద్యశాల ఆవర ణలో 21వ అఖిల భారత పశుగరణ పోస్టులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అనాదిగా హిందూ సంస్కృతి సాంప్రదా యాలు పశుసంపద కు, గోమాతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని గోవులను ప్రత్యేకంగా పూజిం చడం ఆచారంగా ఉందన్నారు. రైతులకు పాడి పరిశ్రమ దారులకు ఆర్థిక ఆదాయం అందించే పశువులను తమ సొంత వ్యక్తులుగా భావించే వారన్నారు. మహా భారతంలో పశువుల ప్రాధాన్యత తె ల్పడానికి గోగ్రహణం అనే ఘటనను రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు పాడి కొరకు పశువుల పెంపకం చేపట్టే వారన్నారు. ఆధునిక సమాజంలో పాడి పరిశ్రమ పశువులు యాంత్రీకరణకు గురి అవుతూ తమ ఉనికిని కోల్పోతు న్నాయన్నారు. దేశంలో పసుపు సంపద పెంపొందించడానికి రైతులకు అదరపు ఆదాయం కల్పన కోసం ప్రభు త్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పశుదరణ చేపట్టిం దన్నారు. తద్వారా దేశంలోని పశువుల వివరాలు తెలుస్తా యని తద్వారా వాడికి అందించాల్సిన పోషణ, వైద్య సాయం, వివా సౌకర్యం వంటివి అందించడానికి వీలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రామేశ్వరరావు, సిబ్బంది ఆడియో బ్యూఎస్ జయ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొక్కలు నాటుతుంటే ఎంపీడీవో చెట్లను నరుకుతున్నాడు

### పాతికేళ్ల చెట్టును నరికిన వైనం

### దళిత నాయకుడు అంజి బాబు





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొక్కలను పెంచాలని మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెట్లు ఉంటేనే జనజీవనానికి జన జీవనానికి ఆక్సిజన్ గా చేస్తాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మొక్కలు నాటుతుంటే. మరోపక్క ఎంపీడీవో కార్యాలయం ముందు 25 ఏళ్లు పైగా ఉన్నాయి చెట్టును ఎంపీడీవో శ్రీనివాసులు మొక్కలు మొక్కలుగా నరికించారు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని దళిత నాయకుడు అంజిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం మొక్కలు,చెట్లు, సంరక్షణ పెంపకం గురించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతా ఉంటే అందుకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కూడా సహకరిస్తూ జిల్లాలో వృక్ష సంపద పెరగాలని కార్యక్రమాలు చేస్తుంటే, కనేకల్ మండల ఎంపీడీవో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాడని కనేకల్ మండల దళిత నాయకుడు అన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో వృక్ష సంపద గురించి అవగాహన కల్పించాల్సింది పోయి గత వైసిపి ప్రభుత్వమే అధికారంలో ఉందన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. వైసిపి నేతలకు లబ్ధి చేకూర్చేందుకు సదరు కార్యాలయంలో చెట్లను నరికించి వంట చెరుకుగా వాడుకోవడానికి, మొద్దులు రూపంలో క్యాష్ చేసుకోవడానికి అప్పనంగా వాళ్లకు కట్టబెడుతున్నాడు అని విమర్శించారు. ఆయన వ్యవహార శైలిని పార్టీలకు అతీతంగా మండల ప్రజలందరూ కూడా వ్యతిరేకిస్తున్నారు అన్నారు. ఎంపీడీవో చేసిన ఈ అనాగరిక వ్యవహారాన్ని పూర్తిస్థాయిలో కలెక్టరు ఆర్డిఓ విచారించి తక్షణమే ఎంపీడీవో శ్రీనివాసులు ని కనేకల్ మండలం నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో శ్రీనివాసులను చరవాణి ద్వారా వరణ కోరగా ఎన్నిసార్లు కాల్ చేసిన మీటింగ్లో ఉన్న తర్వాత చెబుతా అంటూ దాటవేశారు.

## మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు

# పాల్పడుతున్న నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి




### - ఐఎఫ్‌టియు నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పొట్టి శ్రీరాములు సర్కిల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. దేశవ్యాప్తంగా మహిళలు, మైనర్ బాలికల మీద లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, దౌర్జన్యాలు దాడులు ప్రతిరోజు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందినయి. కలకత్తాలో జూనియర్ డాక్టర్ గా తాను పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే గ్యాంగ్ రేప్ గురిరే అత్యంత అమానుషంగా హత్య గావించడం జరిగినది. ఉత్తరప్రదేశ్ అయోధ్య జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల మీద అత్యాచారం, కేరళలో పనిచేసే ప్రదేశాల్లో మహిళల మీద అత్యాచారాలు జరిగినయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలల కాలంలో పదుల సంఖ్యలో మహిళల మీద అత్యాచారులు, హత్యలు దాడులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో గంజాయి, మద్యం మత్తులో, సెల్ ఫోన్లలో వస్తున్న విచ్చలవిడి బ్లూ లు ఫిలుముల మహిళల నగ్న, వీడియోలు, సినిమాలలో సెన్సార్ లేకుండానే మహిళల అర్ధనగ్న దృశ్యాలు పాశ్చాత్తా విష సంస్కృతి వలన వీటిని అరికట్టడంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఐదు నెలల పరిపాలన పూర్తి వైఫల్యం చెందినారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సుగాలి ప్రీతి అత్యాచారం కేసు ను తాను అధికారంలోకి వస్తానే నిందితులను కఠినంగా శిక్షిస్తాను అని ప్రకటించి ఆ విషయం మీద మాట్లాడకపోవడం. రాష్ట్రంలో 32 వేలమంది మహిళలు మిస్సింగ్ అయినారని రాష్ట్రవ్యాప్తంగా గొంతు చించుకొని ఊగిపోయి మాట్లాడిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తానే వీటిపై ఏం మాట్లాడకుండా ఉండడం పవన్ కళ్యాణ్ యొక్క అధికార దాహానికి నిదర్శనం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు హత్యలు, లైంగిక వేధింపులు, దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి, రాష్ట్రంలో గంజాయి, విచ్చలవిడి మద్యం, అశ్లీల వీడియో వ్యాప్ లను బంద్ చేసే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షుడు హనుమంతు, కమిటీ సభ్యులు జిలాన్, భాష, రాందాస్, నారాయణ, గోపి, రంగా నాయక్, పిఓడబ్ల్యు పట్టణ కార్యదర్శి మాబూని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

### పెండింగ్లో ఉన్న రూ.3,480కోట్లు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వైటీసీ రమేష్, వెంకటేష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జూనియర్ కళాశాల మధ్యాహ్నం భోజనం పుప్రారంభించాలని పెండింగ్ ఉన్న వసతి దీవెన విద్య దీవెన విడుదల చేయాలని గుంతకల్ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఓతురు పరమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు వైటీసీ రమేష్, వేంకటేష్ మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్, బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా రూ.3480 కోట్లు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున:ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రేపు జరగబోయేటువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ ఇప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్, సమీర్, కులశేఖర్, చందు, జాకీర్, దివాన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

### కూడేరు డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి

**కూడేరు, మెజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి బుధవారం కూడేరు డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో అతివృష్టి అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయి రైతులు అప్పుల పాలయ్యారు. వ్యవసాయ కూలీలకు గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ఇతర పట్టణాలకు వలసలు పోతూ ఆటోలలో యాక్సిడెంట్ రూపంలో చనిపోతూ ఉన్నారు. అయితే ప్రభుత్వం కరువు మండలాల్లో జాబితాలో అనంతపురం జిల్లాలో 31 మండలాలు గాను కేవలం 7మండలాలనే ప్రకటించి 24 మండలాలను ప్రకటించకపోవడం బాధాకరమన్నారు, అందులో కూడేరు మండలం లేకపోవడం మరింత బాధాకరం అన్నారు. ఇప్పటికైనా కూడేరు మండలాన్ని కరువు కరువు మండలాల జాబితాలో చేర్చాలని మండలంలోని రైతులు కూలీలకు న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశులు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ప్రతినిధులతో కలిసి ఎం రాజు బుధవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత మూడు దశాబ్దాల కాలంగా అలుపెరగని పోరాటాలు చేసి ఎందరో మాదిగలు అమరులయ్యారని, అదేవిధంగా మాదిగలు, మాదిగ విద్యార్థులు పోరాటంలో భాగంగా జైళ్లకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. మాదిగల పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రస్థాయిలో చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం శుభ పరిణామం అని సంతృప్తి వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును మాదిగ జాతి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. న్యాయస్థానం ఆదేశాలను అనుసరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ఎస్సీ వర్గీకరణ నిర్ణయంలో ప్రభుత్వం ఎలాంటి అలసత్వం ప్రదర్శించడం సముచితం కాదని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2002 నుంచి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో మాదిగలకు సుమారు 50 వేల ఉద్యోగాలు వచ్చిన విషయాన్ని చెప్పారు. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయం రాష్ట్ర పరిధిలో లేదని సుప్రీంకోర్టులో కేసు వేసినట్లు గుర్తు చేశారు. అప్పటి నుంచి మాదిగలమైన మేము ఉపాధి ఉద్యోగాలు కోల్పోయి నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతున్నట్లు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు కోరుతున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ పార్లమెంటు డివిజన్ అధ్యక్షుడు ఎం రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు ఓబన్న, నియోజకవర్గ అధ్యక్షులు మారెన్న, తాలూకా ఉపాధ్యక్షులు శివప్ప, మండల అధ్యక్షులు ఎన్. మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిరోధించాలి

## - నెలవారీ నేర సమీక్షా సమావేశం : ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, %జణ% ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాధ్యత అని అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించండి అని అన్నారు. రాంగ్ రూట్ లో వచ్చు వాహనా



లపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు చేశారు . కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు చేశారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ NBWs, NDPS కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో . సమీక్ష నిర్వహించారు.

నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి. డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

## - రామకృష్ణ సేవాశ్రమం వ్యవస్థాపకులు జపాన్ స్వామి ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ
## - వరద బాధితులకు నిత్యావసర సరుకులు,ఇతర సామాగ్రి పంపిణీ

**మడకశిర మేజర్ న్యూస్:** గతంలో అనంతపురంలో పట్టణంలో పండమేరు వాగు వరద నీరు ఉధృతికి సర్వం కోల్పోయిన వరద బాధితులకు అండగా నిలబడుతూ స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల బుధవారం రామక్రిష్ణ సేవాశ్రమం వ్యవస్థాపకులు శ్రీ జపానంద స్వామి వారి ఆధ్వర్యంలో వారు వరద బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతపురం పట్టణం సమీపంలోని ఉప్పరపల్లి గ్రామంలో పాత ఇందిరమ్మ కాలని వరద బాధితులకు వారు నిత్యావసర సరుకులను, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రం పావగడ కేంద్రంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ,కేరళ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ సహా అనేక ప్రాంతలలోవరద భాధితులకువిశేష సేవలను అందించిన రామకృష్ణ సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు జపానంద స్వామికి ప్రత్యేక అభినందనలని వారు తెలిపారు . ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జపానంద్ స్వామి మాట్లాడుతూ, అనంతపురం పట్టణం సమీపంలో వరదలకు తీవ్రంగా



నష్టపోయినటువంటి ఇంకా అధిక సంఖ్యలో బాధితులు ఉన్నారని వారందరికీ కూడా నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రిని అందిస్తామని జపానంద స్వామి తెలిపారు .ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల,జాపానంద స్వామి, నాయకులు, వరద బాధితులు,కాలని వాసులు, పాల్గొన్నారు.

# దుకాణదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలి



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని నంది వెనుక భాగాన దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక టపాసుల విక్రయ దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ దుకాణాలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు వీఆర్వో ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే దుకాణదారులు అగ్నిమాపక నియమాలను పాటించాలని, ప్రతి దుకాణంలోనూ ముందు జాగ్రత్తగా బకెట్లలో ఇసుక నీరు అందుబాటులో ఉంచుకోవాలని ఎవరు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మినహాయించి అధిక ధరలు అమ్మకూడదని దుకాణ యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా దుకాణదారులు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గం ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

## - టిడిపి నాయకులు, పల్లా లక్ష్మి కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : దీపావళి పర్వదినం శుభ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు, పల్లా లక్ష్మి కుమార్ (స్వామి) నరకాసురుని వధించి నరులందరి జీవితాలలో వెలుగును నింపిన మాత – సత్య శౌర్యానికి చెడుపై మంచి విజయానికి ప్రతీక ఈ దీపావళి,వెలుగులు నింపిన ఈ పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు నవ కాంతి మరియు విజయం తెచ్చి ఇవ్వాలని కోరుకుంటూ మీకు ఈ దీపావళి పండుగ సంతోషాన్ని, ఆశలను మరియు విజయాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

# బావిలో మహిళ మృతదేహం లభ్యం

నల్లచెరువు, మేజర్ న్యూస్:మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామ చెరువు కట్ట కింద బావిలో వివాహిత మృతదేహం నీటి పైన తేలాడుతూ ఉండ డంతో గొర్రె కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు. గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన అదే గ్రామానికి చెందిన జిగేరి శారదమ్మగా గుర్తించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. తల్లిని విగత జీవుల చూసిన చిన్నారులు అమ్మ లే అంటూ చేస్తున్న రోదనలతో గ్రామస్తుల కంట నీరు ఉప్పొంగాయి. దేవుడా ఏమిటి ఈ కర్మ అంటూ చిన్నపిల్లలు, అవ్వ, తాతలు కన్నీరు మున్నీరయ్యారు. అందరినీ ఆప్యా యంగా పలకరించే జిగ్గెరి శారదమ్మ మృతి పట్ల గ్రామస్తులు కన్నీ రు అయ్యారు. మృ తికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలికి ఎస్సై మక్బూల్ భాష తన సిబ్బందితో చేరుకొని వివరాలు సేకరించా రు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కల్యంలో శరవేగంగా పనులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని కల్యం పంచాయతీలో నూతనంగా మంజూరైన సిసి రోడ్లు, శరవేగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన టిడిపి సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి. బుధవారం కల్యం గ్రామంలో సిసి రోడ్ల పనులు చేపట్టారు. గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు తిప్పేస్వామి అని గ్రామస్తులు కొనిఆడుతున్నారు. గ్రామంలో అభివృద్ధి దిశగా పంచాయతీ రూపు రేఖలు మారుతుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ సుధాకర్ యాదవ్, నాయకులు పరమేశ్వర, బంకు పరమేశ్వర, హనుమేష్, జై రామ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య రామ్ ముఖ్య అతిథులుగా పాల్గొని దీపావళి పర్వదినం గురించి వివరించారు. పిల్లలు సత్యభామ శ్రీకృష్ణుడు సీతారాముల అలంకరణలో ఆకట్టుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువుతోపాటు పండగల విశిష్టతను కూడా తెలపడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# టపాసులతో జాగ్రత్త : సీఐ యుగంధర్



పామిడి. మేజర్ న్యూస్ : చట్ట వ్యతిరేకంగా టపా సులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవని సీఐ యుగంధర్. హెచ్చరించారు బాణసంచా విక్రయ లైసెన్స్ కలిగిన దుకా ణదారులు మాత్రమే టపాసులు విక్రయిం చాలని, లేని వారు ఎవరైనా అమ్మితే చట్టప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళిని పురస్కరించుకుని పామిడి మండలంలో లైసెన్స్ కలిగిన దుకాణదారులు పాటించాల్సిన నియమ, నిబంధనలు, ప్రజలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తాత్కాలిక లైసెన్సారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామగ్రిని తప్పనిస రిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. 18 సంవత్సరా లలోపు పిల్లలను విక్రయ పనుల్లో ఉంచుకోరాదన్నారు. నిబంధనలు పక్కాగా పాటిం చాలన్నారు. మండలంలో ఎక్క డైనా ప్రమాదం జరిగినా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే 100 లేదా 112. పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాలి : ఎస్పీ వి.రత్న



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హిందూపురం సబ్ డివిజన్ డిఎస్పీ, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ హిందూపురం సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను విచారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. మర్డర్, మిస్సింగ్, ఫోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై ఆరాదీశారు బోర్డర్ చెక్ పోస్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ సమీప ప్రాంతాలలో ఉన్న నివాసాల ప్రజలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చోరీలు జరగకుండా రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేసి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. బ్యాంకులు ఏటీఎంల వద్ద భద్రత చర్యలు చేపట్టి సీసీ కెమెరాలు లేని చోట వాటిని ఏర్పాటు చేయించే విధంగా చూడాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాబరీ, డెకాయిటి వంటి గ్రేవ్ కేసులపై దర్యాప్తులు పకడ్బందీగా చేయాలన్నారు. కేసులు నమోదు చేసే విషయంలో నిజ నిర్ధారణ చేసుకోవాలన్నారు. బాధితుడికి న్యాయం చేయాలన్నారు. ప్రాపర్టీ, ఛీటింగ్, సైబర్ ఫ్రాడ్స్ కేసులలో ఫిర్యాదులు వస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు.జాతీయ రహదారులలో మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నేర నివారణే ప్రథమ ధ్యేయంగా పోలీసులు పనిచేయాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గారు, డీఎస్పీ కేవీ మహేష్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఏవో సుజాత ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐ లు ఆంజనేయులు, రాజగోపాల్ నాయుడు, కరీం, జనార్ధన్, డిటి, డిసిఆర్బి సిఐలు శ్రీనివాసులు సతీష్, గోపీనాథ్ రెడ్డి, ఎస్సైలు మునీర్ అహ్మద్, నరేంద్ర, ఐటి కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాలలో ముగిసిన 68వ చదరంగం పోటీలు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల నందు గత రెండు రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి చదరంగపు పోటీలను సత్యసాయి జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ మొరార్జి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి చదరంగపు పోటీలలో పాల్గొనడానికి ఉమ్మడి 13 జిల్లాల నుంచి దాదాపుగా 130మంది విద్యార్థులు పాల్గొన్నారు. టోర్నమెంట్ రెండు విధాలుగా జరిగింది .మొదటిది గ్రూపు విభాగం అందులో బాలుర విభాగంలో నెల్లూరు జిల్లా మొదటి స్థానం, కృష్ణాజిల్లా రెండవ స్థానం, పశ్చిమగోదావరి జిల్లా మూడవ స్థానాన్ని సాధించారు. అలాగే బాలికల విభాగంలో విశాఖపట్నం మొదటి స్థానంలో, అనంతపురం రెండవ స్థానంలో, వెస్ట్ గోదావరి మూడో స్థానంలో నిలిచాయి. రెండవ విభాగం వ్యక్తిగతం అందులో బాలికలు విభాగంలో త్రిపురాంబిక చిత్తూరు జిల్లా మొదటి స్థానం దక్కించుకోగా తేజ అనూష గుంటూరు జిల్లా రెండవ స్థానం, బబ్లిబాల పశ్చిమగోదావరి మూడవ స్థానం, శ్రావ్య శ్రీ విశాఖపట్నం నాలుగవ స్థానం, మరియు లాస్య శ్రీ లాస్య కడప జిల్లా 5వ స్థానం లో నిలిచారు. అలాగే బాలుర విభాగంలో కొల్లా భవన కృష్ణ మొదటి స్థానంలోనూ, నారాయణ గుంటూరు జిల్లా రెండవ స్థానంలోనూ, మితిలేష్ నెల్లూరు జిల్లా మూడవ స్థానంలోనూ, నితీష్ అనంతపురం నాలుగవ స్థానంలోనూ, సాత్వి పశ్చిమగోదావరి జిల్లా ఐదో స్థానంలో నిలిచారు. వీరంత కూడా నవంబర్ నెలలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయిపోటీలకు ఎన్నికైనట్లు సత్యసాయి జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ మొరార్జీ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, వెంకటేష్, రామకృష్ణ, ఉదయ్ కుమార్ నాయుడు, కృష్ణ, ఆదిరత్నం ,శివకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ బాబు వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# కార్మిక, కర్షకుల సమస్యలపై మరో స్వతంత్ర పోరాటం తథ్యం

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :కార్మిక, కర్షకుల సమస్యల పై మరో స్వతంత్ర పోరాటం తథ్యమని సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నాగేంద్రకుమర్ పేర్కొన్నారు. మోడీ కార్మిక కర్షక, వ్యతిరేకవిధానాలకు నిరసనగా నవంబర్ 26వ తేదీ జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు జయప్రదం కోసం బుధవారం నగరంలోని గణేనాయక్ భవన్‌లో ప్రజా సంఘాల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించానిరఋ. సిఐటియు, ఏపీ రైతు సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎస్.నాగేంద్ర కుమార్, ఆర్ చంద్రశేఖర్ రెడ్డి బాల రంగయ్య, కృష్ణమూర్తి మాట్లాడుతూ 90 శాతం దేశ ప్రజల ఆస్తులను ఆదాని,కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని మోడీ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో ఆదాన్ని ఆస్తులు ప్రపంచ కుబేరులలో రెండో స్థానానికి మోడీ నిరంతరం శ్రమ చేస్తున్నారు. మోడీ ఎన్నికల సందర్భంగా దేశానికి కాపులాగా ఉంటాను ప్రజల ఆస్తికి భరోసా ఇస్తాను మోడీ చెప్పిన మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు . దేశ జనాభా 142 కోట్లు, దేశ అప్పు 165 లక్షల కోట్లు, పెట్రో ఉత్పత్తుల ఆదాయం ఏడాదికి 24 లక్షల కోట్లు, జీఎస్టీ ద్వారా నేరుగా కేంద్రానికి విపరీతంగా పెరిగిన ఆదాయం అయినా అప్పులు ఎవరికోసం అని ప్రశ్నించారు. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ , అవుట్ సోర్స్ కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు వేతనాల కోత బడ్జెట్ కేటాయింపులు తగ్గింపు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా, పనిముట్లు ఎరువులు ధరలు పెంచారన్నారు.ఉపాధి కూలీ రు.600 పెంచాలని, 200 రోజులు పని దినాలు కల్పించి, పట్టణాలకు విస్తరించాలని, కోరారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఖనిజ సంపద ఆధారిత పరిశ్రమలు , ఉపాధి పెంచే మార్గాలు కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని ,విద్యుత్ సంస్థల ప్రవేట్ పరం చేయటం, రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు పెట్టడం, రైతులు ప్రజల పైన భారాల మోపడం కోసం అన్నారు. బీజేపీ నుండి దేశాన్ని రక్షించడానికి సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు నాగమణి ,శివారెడ్డి, వెంకట్ నారాయణ సూరి, ఏటీఎం నాగరాజు, చెన్నారెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, నారాయణరెడ్డి నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి పాలకమండలి సభ్యులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**- హర్షం వ్యక్తం చేస్తూన్న నియోజక వర్గ ప్రజలు**



**మడకశిర,మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ను ప్రభుత్వం టిటిడి పాలక మండలి సభ్యులుగా ఎన్నిక చేయడంతో నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారు. దళిత ఎమ్మెల్యే రాజు ప్రజలకు చేస్తున్న సేవను ప్రభుత్వం గుర్తించి,టీటీడీ పాలక మండలి సభ్యులుగా కేటాయించడం మంచి శుభ పరిణామం అని నియోజక వర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి నియోజక వర్గ అభివృద్ధి కి శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు కృషిచేస్తున్నారని,బలుగు బలహీన అణగారిన నియోజక వర్గ ప్రజలకు అండగా నిలబడుతూ, పేద ప్రజల అభివృద్ధికి ఎల్లవేళ కృషి చేస్తూన్న దళిత ఎమ్మెల్యే రాజు కు టీటీడీ పాలక మండలి సభ్యులుగా చోటు కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు అని నియోజక వర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు .

# 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

కదిరి, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బి రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోని కేవలం ఆరు మండలాల్లో కరువు మండలాలు గా ప్రకటించడం ఆయన ప్రభుత్వం పై మండి పడ్డారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వెంటనే ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరిం చారు.

# అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వర్షాభావ పరిస్థితులు, ఖరీఫ్ ముగిసిన తరువాత అకస్మిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటివల ప్రకటించిన కరవు మండలాల ప్రకటనలో జిల్లాలోని 7మండలాలను మాత్రమే కరువు మండలాలుగా మాత్రమే ప్రకంచారని, మిగతా మండలాల రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. మిగిలిన24మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయకచర్యలు ప్రకటీంచాలని, రైతులు తీసుకున్న ఋణాలు మాఫిచేయాలన్నారు. పత్తి,కంది,మెక్కజోన్న,తదితరపంటలుకూడ చీడపీడలతో పంటలుకూడ పూత పిందెలు కూడ రాలిపోయి అపంటలు కూడ పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రజా ప్రతినిధులు తక్షణమే కరువు మండలాలను అన్ని ప్రకటించేవిధంగా కృషి చేయాలన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్ కు సంబంధించి దాదాపు 86 కిలోమీటర్ల కాలువ వెడల్పు సంబంధించి 14 సం కాలం నుంచి ఏ మాత్రం నిధులు కేటాయించడం లేదన్నారు. వర్షాభావంతో రైతాంగం ఎంతో నష్టపోయిందని ప్రస్తుతం ఏ అధికారులు కూడా రైతాంగాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని హామీలు నెరవేర్చని పక్షంలో ఏపీ రైతు సంఘం సమస్యల కోసం పోరాడుతుందన్నారు.

# బాణాసంచా కేంద్రాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాల్సిందే..

**- పలు సూచనలు,సలహాలు అందించిన పోలీస్ అధికారులు,ఫైర్ సిబ్బంది.రెవెన్యూ సిబ్బంది.**

మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల క్రీడామైధానం లో ఏర్పాటుచేసిన తాత్కాలిక బాణా సంచా కేంద్రాలను మడకశిర ఫైర్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. భాణ సాంచా కేంద్రాల నిర్వాహకులు కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫైర్ సిబ్బంది వారికి తెలియ చేశారు.అదే విధంగా నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలను వారు అందచేసి,బాణసంచా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకొంటూ, జాగ్రత్తలు పాటించాల్సిందిగా నిర్వాహకులకు వారు ఆదేశించారు.ప్రజలు బాణా సంచా కాల్చు సమయములో తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా పిల్లలు టపాకాయలు కాల్చు సమయములో పెద్దలు వారి వెంట ఉండి ఎలాంటి అవంచానియ సంఘటనలకు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు,ఫైర్ సిబ్బంది పట్టణ, గ్రామీణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర సీఐలు రామారావు, రాజ్ కుమార్, ఫైర్ స్టేషన్ పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, బాణాసంచా కేంద్రాల నిర్వహకులు, కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు 'అనంత' కృతజ్ఞతలు

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి – ఉద్యోగులకు శాలువా కప్పి మెమెంటో అందజేసిన కలెక్టర్**



**అనంతపురం మేజర్ న్యూస్:** ఇన్నేళ్లు ప్రజలు, ప్రభుత్వం, శాఖ కోసం ఎంతో పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు "అనంత కృతజ్ఞతలు" తెలుపుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘమైన సేవలో అన్ని రకాల అనుభవాలు ఉద్యోగులకు ఉంటాయని, ప్రజలు, ప్రభుత్వం, శాఖ కోసం ఎంతో పని చేసి ఉంటారన్నారు. 35 సంవత్సరాల పని అంటే ఒక తపస్సు లాంటిదని, ఇన్నేళ్లు ప్రభుత్వం, ప్రజల కోసం మీరు చేసిన కృషికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలో మిషన్ అనంత అనే చిరునామాతో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆల్ ఇండియా రేడియోకి వెళ్లి ప్రజలతో మాట్లాడే కార్యక్రమం చేస్తున్నామని, జిల్లాలో వివిధ పర్యాటక ప్రాంతాల గురించి ప్రజలకు అవగాహన పెంచే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతి నెల నిర్వహించే పదవీ విరమణ మహోత్సవానికి పేరు పెట్టాలని ఒక ఉద్యోగిని అడిగితే అనంత కృతజ్ఞతలు అనే పేరు పెట్టాలని చెప్పడం జరిగిందన్నారు. రాబోయే నెల నుంచి ఈ కార్యక్రమాన్ని అనంత కృతజ్ఞతలు అనే పేరుతో నిర్వహించాలన్నారు. వివిధ శాఖల నుంచి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు ఇన్ని రోజులు ప్రభుత్వానికి, ప్రజలకు చేసిన సేవకు అనంత కృతజ్ఞతలు చెప్పినా సరిపోవని తాను భావిస్తున్నానన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఉద్యోగంలో ఉన్నపుడు ఎంత గౌరవించారో ఇప్పుడు కూడా అంతే గౌరవించాలని వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

### పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమెంటో అందజేత

పదవీ విరమణ పొందిన ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ నుండి పామిడి మండలం రామరాజుపల్లి గ్రామ సచివాలయం విఆర్ఓ వై.జయచంద్రారెడ్డి, అనంతపురం హెచ్.ఎల్.సి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు, డిఆర్డిఏ నుండి బ్రహ్మసముద్రం మండలం ఏపిఎం ఏ.నీలమని, ఏపీఎస్పీడీసీఎల్ నుండి జేఏవో అసిక్ హుస్సేన్, లైన్మెన్ ఎం.రామకృష్ణా నాయుడు, డిఎంఅండ్హెచ్ఓ నుండి పెద్దవడుగూరు పిహెచ్సి సిహెచ్ఓ కె.చిట్టితల్లి, డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ నుండి వాచ్మెన్ కె.కమలానభరావులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమెంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, డిఆర్ఓ వారందరితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రయోజనాలపై కేంద్రంతో రాజీపడితే

# కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లే..

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రయోజనాలు విషయాలాల్లో కూటమి ప్రభుత్వం కేంద్రంపై పోరాడి సాధించకుండా లాలుచి పడితే రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు మాసాలలో పోలవరం నిర్వహితులు కొండలు గుట్టల పైన నివాసముంటున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమైనదో పోలవరం నిర్వహితులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అంతే బాధ్యత ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే రాష్ట్ర ప్రయోజనాల దెబ్బతింటాయన్నారు. ఈ విషయంపై విశాఖపట్నంలో రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు, ఇరిగేషన్ నిపులను ఆహ్వానించి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అమరావతి అభివృద్ధికి ఒక రూపాయి కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా అప్పుగా వరల్డ్ బ్యాంకు నుంచి 15 వేల కోట్లు, హడ్కో లో 11 కోట్లు తీసుకొని కట్టుకోమని చెప్తున్నారు అన్నారు. 196 టీఎంసీల నీటి నిల్వ ఉండాలంటే 45.72 మీటర్ల ఎత్తు ఉంటే 960 మెగావాట్ల విద్యుత్తు తయారవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లు ఎత్తు కాకుండా 41.15 మీటర్లో కుదిస్తామని చెప్పడం చూస్తుంటే రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కొరకు కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. . రాబోవు కాలంలో 12 వేల కోట్ల భారం పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయాల పైన నవంబర్ 7వ తేదీన విశాఖపట్నంలో వామపక్ష సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనంతపూర్ జిల్లాలో 31 మండలాలకు గాను ఏడు మండలాలకు కరువు ప్రాంతాలుగా ప్రకటించారన్నారు. ఈ విషయంపై టిడిపి నాయకులు నోరు తెరవాలి అన్నారు. టిడిపి గెలుపుకు రైతులు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. కరువు మండలాలు గుర్తించడంలోనూ, పంట నష్టం, అన్నదాత సుఖీభవ, రైతు బంధు, పంటల ఇన్సూరెన్స్ విషయంలో రైతులకు




అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయాలపై నవంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రిని, ఇరిగేషన్ మంత్రులను కలవడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్, అనంత జిల్లా కార్యదర్శి సి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, అనంత జిల్లా సహాయ కార్యదర్శి పి.నా రాయణస్వామి, నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలి

అనంతపురము రూరల మేజర్ న్యూస్ : వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకు బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా హుసేన్ మాట్లాడుతూ గత కొన్ని నెలల ముందు బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన " వక్ఫ్ అమెండ్మెండ్ బిల్" కు వ్యతిరేకత తెలపాలని, ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకత తెలపాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. మైనారిటీల సంక్షేమ నిమిత్తం "దుల్హన్ పతకం" ఇమామ్, మౌజాన్ లకు గౌరవ వేతనం, మసీదు, మదరస మరమ్మతులకు నిధుల కేటాయించేలా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ గౌరవ అధ్యక్షులు అల్లి పీరా, అధ్యక్షులు కె. చాంద్ భాషా, హాజీ వలి, సద్దాం ,ఖాజా మొహిద్దీన్, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ ఫీజు పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**–పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బిల్డింగ్ ఫీజు పేరుతో రూ.10,000 నుండి రూ.12,000 వరకు విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న ఎస్ఐఆర్టి కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కళాశాల యాజమన్యం ఈ బిల్డింగ్ ఫీజును విద్యార్థుల తల్లితండ్రుల నుంచి బ్యాంకు ద్వారా కానీ ఫోన్ పే ద్వారా కానీ వెయ్యకూడదని కండిషన్ పెడుతూ ఈ ఫీజు పే చేస్తేనే హాల్ టికెట్ ఫీజు కట్టించుకుంటామని, విద్యార్థులకు బెదిరింపులు ఫీజు కట్టిన వెంటనే చిన్న స్లిప్పు లాంటిది ఇచ్చి విద్యార్థుల్ని మభ్యపెడుతున్నటువంటి పరిస్థితి దీనిపై విద్యార్థులు మాట్లాడితే మార్కులు తగ్గిస్తారేమో అని, భయపడుతూ అక్రమంగా డబ్బువసూలు చేస్తున్నారని, జెఎన్‌టీయూ వీసీ దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముగిసిన వర్క్‌షాప్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** స్థానిక పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)లో 'మానవతా విలువలు , ఒత్తిడి నియంత్రణ' అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ ముగిసిం ది. చివరి రోజున ముగింపు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకియాట్రిస్టిక్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ వారి యొక్క ఆశయాలను ఎలా నెరవేర్చుకోవాలో చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలను పాటిస్తూ, ఒత్తిడి నుంచి బయటపడి వారు నెరవేర్చుకోవాల్సిన నిర్దేశాలను ఎలా అవరోదించాలో వివరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రవికుమార్‌ని, వివిధ సెషన్స్‌లో సహకారాన్ని అందించిన వక్తలని దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దీప్తి జోవర్ధన, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రెడ్డి, కోఆర్డినేటర్, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతులు డాక్టర్ లక్ష్మీనరసప్ప, డాక్టర్ కిరణ్ కుమార్ రావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కరవు మండలాల ప్రకటనలో 'అనంత'కు అన్యాయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కరవు మండలాల ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం అనంతపురము జిల్లాకు అన్యాయం చేసిందని, జిల్లాలోని 31 మండలాల్లో కేవలం 7 మండలాలుగా ప్రకటించి అన్యాయం చేసిందని, రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నగరంలో టవర్ క్లాక్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం క్రిష్ణమూర్తి ,కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి, అనావృష్టి వల్ల సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. జిల్లాలో 24 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కలిపించాలని డిమాండ్ చేశారు ఖరీఫ్ లో సకాలంలో వర్షాలు రాక జిల్లాలోని 3 లక్షల ఎకరాలు బీడుగా పెట్టారని, సాగు చేసిన పంటలు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం ఇతర పంటలు జూలై సెప్టెంబర్ లో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బ తిన్నాయి. పంటలకు కీలకమైన జులైలో 62 శాతం, సెప్టెంబర్ లో 56 శాతం లోటు వర్షపాతం నమోదు కావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ ,రామిరెడ్డి ,రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి ,నాయకులు నల్లప్ప ,వెంకట ,కొండ రమేష్ ,నారాయణ రెడ్డి ,కొండా రెడ్డి ,నాగమ్మ ,చిదంబరమ్మ, సువర్ణమ్మ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకట రమణ కుమారుడు విష్ణు వర్ధన్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరిలో ఇంటర్ చదువుతున్న కొడుకు ఎంతో ఆశగా పండుగ వేళ ఇంటికి రావాలని బయలుదేరి కాన రానీ లోకాలకు వెళ్లిపోయా రని విష్ణు తల్లి కృష్ణమ్మ బోరున విలపించింది. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 10 వేల రూపాయల ఆర్థిక అందించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, బుట్టి నాగభూషణం నాయుడు, పాపారాయుడు, అబ్బాస్ ఖాన్, సలాం ఖాన్, బాబావలి, రవి, శివారెడ్డి ,కేశవరెడ్డి, టిడిపి జనసేన బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం టీడీపీ మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతోంది. అందులో భాగంగా బుధవారం మూడవ వార్డులోని వీకే ఆదినారాయణరెడ్డి కాలనీ, నాయీ బ్రాహ్మణ కాలనీ, చైతన్య కాలనీ, వెంగమనాయుడు కాలనీలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అవగాహన కల్పించారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి రూ. 5లక్షల ప్రమాదబీమాతో పాటు ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాది అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వం పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్శిచౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా. వైస్ ఎంపీపీ కాయల మహేష్, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి శివశంకర్, నాయకులు ఆర్ఆర్ రమేష్, ప్రతాప్ యాదవ్, శివ, తిమ్మప్ప, ఓబుళకృష్ణయ్య యాదవ్, పురుషోత్తం, శివఅభిరాం, వెంకి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపిక

### ముదిగుబ్బకు అంతర్జాతీయ గుర్తింపు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :డిసెంబర్ రెండో వారం లో థాయిలాండ్ దేశంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన స్థానిక శాంతి ఆనంద పాఠశాల ఉపాధ్యా యురాలు కృషి అభినందనీయమని, ముదిగుబ్బకు అంత ర్జాతీయ గుర్తింపు తేవడం మన అందరికీ గర్వకారణం అని తెలుగుదేశం పార్టీ కష్ట ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. అంతర్జా తీయ యోగా పోటీల కు ఎంపికైన ప్రభావ తిని బుధవారం శాంతి ఆనందా పాఠశాల డైరెక్టర్ హేల్గా శాంతి, మనోహర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ముదిగుబ్బ వంటి చిన్న పట్టణంలో విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తూ పలువు రిని తీర్చిదిద్దుతూ తాను నానాటికి యోగాలో నైపుణ్యాలు పెంచుకుంటూ మండల స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడం పోటీ లలో పాల్గొంటూ ఇతరులకు స్ఫూర్తి దాతగా నిలుస్తున్నా రన్నారు.భవిష్యత్తులో మరి కొందరిని అంతర్జాతీయ స్థాయికి తీసుకొని రావాల న్నారు. అక్టోబర్ 27వ తేదీన కర్ణాటక రాష్ట్రం శివమొగ్గలో నిర్వహించిన సెవెంత్ నేషనల్ స్థాయి యోగా సనా ఛాంపియన్ షిప్ 24 లో పాల్గొని ప్రభా వతి తన నైపుణ్యంతో అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపిక కావడం అలాగే 11 13 వయస్సు స్థాయి లో మేఘన నాగో స్థానం, తేజస్విని ఐదవ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సొసైటీ అధ్యక్షులు చంద్ర మోహన్, పాఠశాల సిబ్బంది ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వాల్మీకి మహర్షి రచించిన రామాయణమే ఆదర్శం

### - వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రతి మనిషికి వాల్మీకి రామాయణమే ఆదర్శ నీయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహా విష్కరణ కార్యక్రమా నికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తోనే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అమలు అవుతున్నా యన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదా యాలకు ప్రపంచ వ్యాప్తంగా గౌరవం వచ్చిందంటే వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తోనే అన్నారు. రామాయ ణం తోనే వాల్మీకి మహర్షికి ఆదికవి గా బిరుదు వచ్చింద న్నారు. మనిషి జీవి తానికి వాల్మీకి మహర్షి చక్కని బాట వేశారని గుర్తు చేశారు. మనిషి జీవితంలో అన్న దమ్ముల అనుబంధం రామలక్ష్మణులు రూపంలో చక్కని బాట వేశారని గుర్తు చేశారు. భర్తకు భార్య ఏ విధంగా ఉండాలో సీతాదేవి ఆదర్శంగా రామాయణంలో చూపించారు భర్త ఏ విధంగా ఉండాలో శ్రీరాముడు రూపంలో రామాయణాన్ని అద్భుతంగా రచించిన మహాకవి వాల్మీకి అని కొనియాడారు. నమ్మ కస్తుడు విశ్వాస పాత్రుడు హనుమం తుడు శ్రీరామునికి ఏ విధంగా అండగా ఈ రామాయణంలో చక్కగా వివరించిన మహా యుగ పురుషుడు వాల్మీకి అని తెలిపారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నేడు బీసీ జాబితాలో ఉన్న వాల్మీకులకు ఎస్టీ జాబితాలోకి చేర్చేం దుకు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత కృషి చేస్తున్నారని తెలి పారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక లాంటి వారిని అలాం టి వారిలో వాల్మీకులు తెలుగుదేశం పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ మండల వాల్మీకి సంఘం నాయకులు మద్దిలేటి డాక్టర్ బోయ మనోహర్ , కృష్ణమూర్తి , టీడీపీ మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి,పీట్ల సుధాకర్ , శివారెడ్డి , లక్ష్మీ నారాయణ రెడ్డి, జౌళి బాబా , మండల వాల్మీకి సంఘం నాయకులు చిన్న కొండప్ప , రామాంజ నేయులు , ఓడిసి కిష్టా , మీసేవ సుధాకర్ తిప్పేపల్లి పెద్ద కొండప్ప ,మిట్టపల్లి శ్రీరాములు నాగేశ్వరి ,ఆదినారాయణ, నరసింహులు , వాల్మీకి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణకారుల కార్పొరేషన్ చైర్మన్ పదవి

# విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలి..

### - సీఎం చంద్రబాబుకు విన్నవించిన భాస్కర్‌బాబు..వరదబాధితుల సహాయార్థం రూ.10 లక్షలు చెక్కు అందజేసిన శంకర్రావు





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తాము అధికారంలోకి వస్తే స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు అన్నారు. అయితే ఈ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అనాదిగా స్వర్ణకార వృత్తిలో ఉన్న విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని సీఎంను కోరారు. చేనేతల కార్పొరేషన్‌కు అదే సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పిస్తున్నారన్నారు. అదేవిధంగా స్వర్ణకారుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన విశ్వబ్రాహ్మణులకు చైర్మన్, డైరెక్టర్ల నియామకంలో 50శాతం అవకాశం కల్పిస్తే స్వర్ణకారుల అభివృద్ధి బాటలు వేసిన వారవుతారని పేర్కొన్నారు. ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు భాస్కర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ యాదవ్, అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భాస్కర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ బాబు, బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మద్యం షాపు మార్చండి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని బళ్లారి చౌరస్తాలోని షాప్ నెంబర్ 16.. సుధా వైన్స్ తొలగించాలని, అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలని మహిళలు, దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనువుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బళ్లారి చౌరస్తాలో వందలాది మంది మహిళలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనవుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. బళ్లారి చౌరస్తా నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం కారణంగా ప్రయాణీకులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగుబోతులు నిత్యం ప్రయాణికుల్ని, స్థానిక మహిళల్ని వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సుధా వైన్స్‌ను అక్కడి నుంచి తొలగించాలని మహిళలు, దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనవోలు ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.



# విశ్వకర్మ పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** అర్హులందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు,ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాల న్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని, పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 9 పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో, పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3914 ఆమోదాలు/అనుమతుల జారీ కోసం వ్యవస్థాపకులు దరఖాస్తు చేసుకున్నారు. పీఎం విశ్వకర్మ లోన్ అందుకున్న వ్యక్తుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించి రుణం మంజూరు చేయబడిన లబ్ధిదారులను సందర్శించి, ఫీడ్‌బ్యాక్‌ను సమర్పిం చాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పెండింగ్ అప్లికేషన్‌లను క్లియర్ చేయడానికి జి ఎస్ డబ్ల్యూ(%+ూఔ%) శాఖకు వచ్చిన దరఖాస్తులు ధృవీకరించబడాలని అందుకు సచివాలయంలోని సంక్షేమ అధికారుల సేవలను వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహల్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.